చిన్నారులను ఆశీర్వదించిన సర్పంచ్ శోభా రమణారెడ్డి

నవతెలంగాణ-పెదవూర



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం కొత్తలూరు గ్రామానికి చెందిన బొల్లికొండ చినలింగయ్య, మల్లమ్మ కుమారులు అశోక్, హిమబిందు ఎన్ఆర్ ఐల కుమార్తె అక్ష, రెండవ కుమారుడు నర్సిహమ్మా, విజయ కుమారుడు విహాన్ మొదటి జన్మదిన వేడుకలకు స్థానికసర్పంచ్ నులక శోభ రమణారెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో సరిత శంకర్, మాజీ ఉప సర్పంచ్ నులక లింగారెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ రావుల పాటి లింగయ్య, సోమయ్య, కోటయ్య, కట్టెబోయిన వెంకటయ్య, నులక నవీన్ రెడ్డి, కర్నె వెంకట్ రెడ్డి, కూన్ రెడ్డి దామోర్ రెడ్డి, కర్నె జీవన్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, అరుణ్ కుమార్ రెడ్డి, కబడ్డీ ప్లేయర్ ఖాసీం, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ 1

నల్లగొండ

సోమవారం | జనవరి 29, 2024 | www.navatelangana.com

నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన వంటేపాక చంద్రయ్య, పరిధల వెంకన్న అనారోగ్యంతో నలగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మన్ దైద రవీందర్ వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెడిసిన్ కోసం ఆర్థిక సహాయం అందజేశారు. అయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉన్నారు.

చిగురిస్తున్న ఆశలు

- 23 ఏండ్లుగా సేవలు
- మెనూ చార్జీలు అంతంత మాత్రమే
- గౌరవ వేతనం పెంపుపై మహిళల్లో ఆశలు



నవతెలంగాణ-నల్గొండటౌన్

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహిస్తున్న మహిళల్లో గౌరవ వేతనం పెంపుపై ఆశలు చిగురిస్తున్నాయి. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న గౌరవ వేతనం వారికి ఏమాత్రం సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. తాము అధికారంలోకి వస్తే గౌరవ వేతనం రూ.10వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి పెంచకపోగా, అనేక పోరాటాల ఫలితంగా గత ఏడాది బీఆర్ఎస్ ప్రభుత్వం వెయ్యి నుంచి 3 వేలకు పెంచింది. పెంచిన గౌరవ వేతనాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2022 ఏప్రిల్ నుంచి అమల్లోకి తీసుకవస్తామని హామీ ఇచ్చినప్పటికీ, గత ఏడాది జూలై మాసం నుంచి ఇస్తున్నది. కేంద్ర రూ. 1000, రాష్ట్ర ప్రభుత్వం రూ. 2వేలు కలిపి మొత్తం రూ. 3వేలు ఇస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు ఇచ్చే గౌరవ వేతనాన్ని రూ.10 వేలకు పెంచుతామని హామీ ఇచ్చింది. అంతేగాకుండా మేనిఫెస్టోలో పెట్టింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సీట్లు సాధించి అధికారంలోకి రావడంతో నిర్వాహకుల్లో ఆశలు రేకెత్తుతున్నాయి.

ఇరవై మూడేళ్లుగా సేవలు..

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులు అత్యధిక మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే కావడం గమనార్హం. వారికి సరైన పోషకాహార తిండి లేక చాలా మంది పాఠశాలలకు రావడం లేదు. ఈ పరిస్థితిని గమనించిన అప్పటి కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఉన్న రాష్ట్రాల్లోని కొన్ని పాఠశాలల్లో 1995 ఆగస్టు 15వ తేదీ నుంచి మధ్యాహ్న భోజన పథకాన్ని అమల్లోకి తీసుకవచ్చింది. ఆ తర్వాత 2001 నవంబరు 28 నుంచి అన్ని పాఠశాలల్లో పథకాన్ని అమల్లోకి తీసుకవచ్చారు. మొదట ఈ పథకాన్ని ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే అమలు చేయగా, 2007 అక్టోబరు నుంచి 8వ తరగతి వరకు చదివే విద్యార్థులకు కూడా వర్తింపజేశారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని రోజులకు 9,10 తరగతులు చదివే విద్యార్థులకు కూడా పథకాన్ని అమలు చేశారు. 1 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి అయ్యే ఖర్చులో కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం బడ్జెట్ కేటాయిస్తున్నది. 9,10 తరగతులు చదివే విద్యార్థులకు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చును భరిస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని 27,909 పాఠశాలల్లో చదువుతున్న సుమారు 26 లక్షల మంది విద్యార్థులకు అమలు చేస్తున్నారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నది. దీంతో విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తూ భోజనాన్ని తింటున్నారు. పాఠశాలల్లో ఈ పథకాన్ని అమలుచేసే బాధ్యతను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగించింది. ఇద్దరు, ముగ్గురు మహిళలు కలిసి భోజనాలను సిద్ధం చేసి వడ్డిస్తున్నారు.

మెనూ చార్జీలు అంతంత మాత్రమే..

మధ్యాహ్న భోజన పథకం అమలు కోసం నిత్యావసర సరుకుల మెనూ చార్జీలు కూడా అంతంత మాత్రంగానే ఇస్తున్నారు. ప్రభుత్వం బియ్యం మాత్రమే సరఫరా చేస్తోంది. నిర్వాహకులు మెనూ ప్రకారం చేసే వంటలకు తరగతుల వారీగా బిల్లులు చెల్లిస్తున్నది. 1 నుంచి 5వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ. 5.45 చొప్పున, 6 నుంచి 8వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రూ. 8.17, తొమిది, పదవ తరగతి చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10.67 చొప్పున చెల్లిస్తున్నారు. అలాగే వారానికి మూడుసార్లు ఉడకబెట్టిన కోడిగుడ్లను విద్యార్థులకు పెట్టాల్సి ఉంటుంది. వీటికి ఒక్కో గుడ్డుకు రూ.5 మాత్రమే చెల్లిస్తున్నది. వాస్తవానికి బహిరంగ మార్కెట్లో ప్రస్తుతం ఒక గుడ్డు ధర రూ.6.50 నుంచి రూ.7 పలుకుతున్నది. రోజురోజుకు నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు పెరుగుతుండడంతో ప్రభుత్వం ఇస్తున్న బిల్లులు ఏమాత్రం సరిపోవడం లేదని మహిళలు చెబుతున్నారు. ఈ పథకాన్ని అమలుచేస్తున్న ఒక్కో వర్కర్‌కు కేంద్ర ప్రభుత్వం నెలకు రూ.1000 చెల్లిస్తున్నది. 23 ఏళ్ల గడుస్తున్నా కూడా అంతే గౌరవ వేతనాన్ని కేంద్రం ఇస్తున్నదని, ఒక్కరూపాయి కూడా పెంచలేదని నిర్వాహకులు చెబుతున్నారు. పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది జూలై నుంచి అదనంగా రూ.2వేలు ఇస్తున్నది. అయినా కూడా ఈ గౌరవ వేతనం,నిత్యావసరాలు, వంగ గ్యాస్, కోడిగుడ్లకు ఇచ్చే డబ్బులు సరిపోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటలకు వంట చేసేందుకు పాఠశాలలకు వెళితే ఇంటికి తిరిగి వచ్చేసరికి మధ్యాహ్నం 3 అవుతుందని, ఆ తర్వాత వేరే ఏ పనిచేసే పరిస్థితి లేదన్నారు. బయట కూలీకి పోతే రోజుకు రూ.300 ఇస్తుండగా, ఉపాధిహామీ కూలీకి వెళ్లినా రూ.200కు తక్కువ రావని నిర్వాహకులు చెబుతున్నారు. ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.10వేల గౌరవ వేతనాన్ని వెంటనే అమల్లోకి తీసుకరావాలని, ఉచితంగా కోడిగుడ్లు, వంట సామగ్రిని, వంట గ్యాస్‌ను సరఫరా చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

విద్యారంగమే తొలి ప్రాధాన్యం కావాలి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



నూతన ప్రభుత్వానికి విద్యా రంగమే తొలి ప్రాధాన్యం కావాలని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ విద్యారంగం అడుగులు పడాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం శాలిగౌరారం మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా విస్తృత కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సర్కారు కేజీ టూ పీజీపై హామీ ఇచ్చి విద్యారంగానికి కేటాయింపులు పెంచకుండా ప్రభుత్వ విద్యావ్యవస్థను అస్తవ్యస్త పరిచిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అందరికీ నాణ్యమైన, గుణాత్మక విద్య అందించేలా చొరవ చూపాలని కోరారు. అవసరమైన చోట, కొత్తగా అభివృద్ధి చెందుతున్న నగర ప్రాంతాల్లో పాఠశాలలను నెలకొల్పాలని కోరారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ సమస్యలపై అలుపెరుగని పోరాటానికి పెట్టిన పేరు టిఎస్ యూటిఎఫ్ అని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణలో యుటిఎఫ్ ముందుంటుందని, ఉపాధ్యాయ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తన వంతుగా తీసుకెళ్తానని పేర్కొన్నారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడుతుందన్నారు. నూతన విద్యా విధానం కేంద్రీకరణ, కాషాయీకరణగా ఉందని వెంటనే రద్దు చేయాలన్నారు. విద్యాపనితీరు సూచిక(పీజీఐ) ప్రకారం రాష్ట్రం 31వ స్థానంలో ఉండటం విద్యలో వెనుకబాటును సూచిస్తోందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపునిచ్చి పదోన్నతులు కల్పించాలని, వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగాన్ని పునర్నిర్మాణం చేపట్టుటకు కంకణం కట్టుకున్నారని, మరో రెండు, మూడు నెలలలో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శులు యం.రాజశేఖర్ రెడ్డి, జి.నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, టిఎస్ యూటిఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్, యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, నల్లగొండ ఉపాధ్యక్షులు బక్క శ్రీనివాస చారి, బి.అరుణ, జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

- మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



నిరంతరం పేదవారి కోసం పరితపించి, అందరికి అన్ని హక్కులు సమానంగా అందాలనే మహోత్తం మైన లక్ష్యంతో పనిచేసి, కడవరకు కమ్యూనిస్టు పార్టీ కోసం పనిచేసిన ఎర్రజెండా ముద్దు బిడ్డల ఆశయ సాధన కోసం కృషి చేయాలనీ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సిపిఎం సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ మహిమూద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయం లో చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కామ్రేడ్ మహిమూద్ విద్యార్థి దశ నుండే పేద వారి కోసం పనిచెయ్యాలనే ఆశయంతో ఎర్రజెండా చేతపట్టి అందరికి అన్ని హక్కులు సమంగా అందాలనే లక్ష్యంతో పనిచేసారని చెప్పారు. మిర్యాలగూడ పట్టణంలో సిపిఎం పార్టీ నిర్మాణం కోసం వారి వంతు కృషి వారు చేసారని ఆయన ఆశయ సాధన కోసం నేటి తరం కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డా మల్లు గౌతమ్‌రెడ్డి, తిరుపతి రామూర్తి, రెమడాల పరుశురాములు, సీనియర్ నాయకులు పగిడోజు రామూర్తి, సత్యనారాయణరావు, పాదురి గోవర్ధన, కోటిరెడ్డి, కోడిరెక్క మల్లయ్య, రామారావు, దేవయ్య, చారీ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణ చేయాలి: ఎస్‌డబ్ల్యూఎఫ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

గత పదేండ్ల నుండి కార్మికులకు వేతనాలు పెరగక అరకొర జీతాలతో అలమటిస్తున్న కార్మికులకు తక్షణమే వేతన సవరణ చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె ఎస్ రెడ్డి డిమాండ్ చేశారు. డిపోలలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు, మహాలక్ష్మి పథకం ద్వారా పెరిగిన పనిభారం తదితర సమస్యలను భౌతికంగా అధ్యయనం చేయడం కోసం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం మిర్యాలగూడ డిపోని సందర్శించి కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులపై విపరీతమైన పని భారం పెరిగిందని, మహాలక్ష్మి పథకం ద్వారా కార్మికులకు అనేక సమస్యలు ఉత్పత్నం అవుతున్నాయని యాజమాన్యం తక్షణమే ఈ పథకంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వేతన సవరణతో పాటు విలీన ప్రక్రియను పూర్తి చేసి కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్యారేజ్ కార్మికులకు సరైన పనిముట్లు లేక ఇబ్బంది పడుతున్నారని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.నర్సింహా, బత్తుల సుధాకర్, రీజియన్ సహాయ కార్యదర్శి వినయ్ కుమార్, ప్రచార కార్యదర్శి కృష్ణయ్య, డిపో కార్యదర్శి రాములు,రమణా రెడ్డి, కార్మికులు ఇక్బల్, బేగం, సోమయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

యువత డ్రగ్స్ మహమ్మారికి అలవాటుపడి జీవితం నాశనం చేసుకోవద్దు

నవతెలంగాణ-చింతపల్లి



యువత డ్రగ్స్ మహమ్మారికి అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని నాంపల్లి సీఐ నవీన్ కుమార్, ఎంపిటిసి ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం అన్నారు. శనివారం రాత్రి చింతపల్లి మండలంలోని కురంపల్లి గ్రామంలో రాత్రి గంజాయి, డ్రగ్స్ మత్తు పానీయాలు రోడ్డు ప్రమాదలపై పోలీస్ శాఖఆధ్వర్యంలో యువతకు అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. యువత మారక ద్రవ్యాలకు అలవాటు పడితే నాశనం అవుతుందని, ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే అలాంటి వారిపై చట్టరీత్ చర్యలు తీసుకుంటామని, ఎవరైనా సమాచారం ఇస్తే వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని యువత మంచి కార్యక్రమాలు చేపట్టాలి తప్ప చెడు వ్యసనాలకు లోను కావద్దని పలువురు సూచించారు. మండలంలో ప్రతి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి అవగాహన సదస్సులు చేపడతామని తెలిపారు. ఈ యొక్క సభ ఏర్పాట్లకు సహకరించినటువంటి ఎంపిటిసి ఎగిరిశెట్టి అనిత శ్రీశైలంకు, కట్ట మహేష్ ధర్మారం వెంకటేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యువత చెడిపోకుండా సదస్సులు పెట్టిన వారిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రారెడ్డి సర్పంచి బొడ్డు శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

మట్టారెడ్డికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పడిగపాటి మట్టారెడ్డి (45) గుండెపోటుతో శనివారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహా రెడ్డి కిష్టాపురం గ్రామానికి చేరుకొని మట్టారెడ్డి మృతి దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి తమ ప్రగాడ సంతాపం తెలిపారు.. వారి వెంట సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, పిస్కే ప్రసాద్, జక్క నాగేశ్వర్ రావు, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నామినేటెడ్ పదవుల్లో పద్మశాలీలకు అవకాశం కల్పిస్తాం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ప్రమాణస్వీకారం, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, సంఘ కన్వీనర్ భావాండ్ల పాండు, యర్రమాద రాములు చేతులమీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పద్మశాలిసంఘం అభివృద్ధికీ, వచ్చే న్నికల్లో, నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించి, మార్కెండేయ స్వామి దేవాలయం నిర్మాణానికి పట్టణంలో స్థలమును త్వరలోనే కేటాయించి గుడినిర్మాణానికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నూతన అధ్యక్షకార్యదర్శి జెల్లా రాంబాబు, రామాప్రసాద్, కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చిలుకూరి సక్కుభాయ్, అమృతం సత్యం, చిలుకూరి రమాదేవి, నవాబ్, డాక్టర్ కృష్ణయ్య, రాపోలు వెంకటేశ్వర్లు, పిల్లమర్రి రమేష్, క్యేమా వెంకటేశ్వర్లు, జిల్లా ప్రభాకర్,మసురం కృష్ణమోర్తి, కోడి జనార్దన్,సోమయ్య, జెల్లా బిక్షం, చిలుకూరి బాలు, శ్యామ్,రావిరాల నాగేందర్, భాస్కర్, గంజి వెంకటేశ్వర్లు జెల్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

తల్లి దండ్రులు పిల్లలకు ఆత్మవిశ్వాసం ఇవ్వాలి

- ప్రముఖ సిని సంగీత దర్శకులు, నటులు ఆర్ పి పట్నాయక్



నవతెలంగాణ-మిర్యాలగూడ

పుట్టిన ప్రతీ వ్యక్తి తన చుట్టూ ఉన్న సమాజహితం కొరకు పాటు పడాలని, తమ పిల్లల కొరకు ఆస్తులు కూడబెట్టడం కొరకు వేంపర్లాడకుండా ఆత్మ విశ్వాసం పెంపొందునట్లు కృషి చేయాలని ప్రముఖ సినీ సంగీత దర్శకులు, నటులు, నంది అవార్డ్ గ్రహీత ఆర్ పి పట్నాయక్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ లోని యస్ వి గార్డెన్ పంక్షన్ హాల్ నందు మునీర్ అహ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన జనయేత్రి ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా పాల్గొన్న ఆయన మునీర్ ఆధ్వర్యంలో ని జనయేత్రి ఫౌండేషన్ కుల, మతాలకు,రాజకీయాలకు అతీతంగా అభాగ్యులకు, అనాధలకు చేస్తున్న సేవలను కొనియాడుతూ మునీర్ టీం ను అభినందించారు. ప్రపంచ ప్రఖ్యాత బ్లడ్ డోనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ రక్తం సరైన సమయం లో లభించక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నా రని,ప్రతీ ఒక్కరు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా రక్త దాతలు గా ముందుకు వచ్చి ప్రాణాలు కాపాడాలని ఆ దిశగా కృషి చేస్తున్న జనయేత్రి టీం ను ప్రశంషించారు. నాగార్జున విద్యా సంస్థల అధినేత, విశ్రాంత ప్రిన్సిపాల్ అనుముల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తన దగ్గర విద్యాభ్యాసం చేసిన మునీర్ చేస్తున్న సేవలను అభినందిస్తూ నిరుద్యోగులకు గతం లో శిక్షణ, మెటీరియల్ ను ఇప్పించడం ద్వారా 14 మంది ఉద్యోగాలు సాధించారని, అదే స్పూర్తితో జనయేత్రి ఫౌండేషన్ కూడా నిరుద్యోగులకు బాసటగా నిలవడానికి కృషి చేయాలని, దానికి తన వంతు సహాయ సహకారాలను అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డ్ గ్రహీత సాజీదా ఖాన్,పుడమి సాహితీ వేదిక అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి,ప్రముఖ ప్యారచూట్ అంబాసిడర్ దుర్గా లావణ్య, ప్రముఖ సామాజిక నాయకురాలు కర్నె శిరీష అలియాస్ బర్రెలక్క, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత వెంకట్రామ్ నాయక్, ఫౌండేషన్ ముఖ్య సలహాధారులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, అహ్మద్, జిల్లా ఫౌండేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కంబాల శివలీల, తాజ్ బాబా, పల్లె కిషోర్, ఆజ్మత్ ఖాన్,పోగుల సందీప్,మదీహా,నర్సింహా, జాజుల కృష్ణ, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, జెవివి నాయకులు కందుకూరి సుదర్శన్,షేక్ బాబా,ప్రవీణ్, శీరోజ్ బాబా, ఫాహీం,నర్సయ్య,,రషీద్, అలేము ద్దిన్,జరీనా, జానిబాబా,నర్సింహ, జాజుల కృష్ణ,కల్యాణి రెడ్డి, సంజీవ రెడ్డి, మునీబ్,జాకీర్,అమీర్ అలీ, శాంతా బాయ్,రహీమ్ ఖాన్, మారం శ్రీనివాస్, నారాయణ రెడ్డి,శ్రీనివాస్ రావు, లింగారెడ్డి, నూతన్,భువన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్టును పునరుద్ధరించాలి

- ఫిబ్రవరి 16 సమ్మెకు పిలుపు

నవతెలంగాణ-నల్గొండటౌన్



సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ ఆక్ట్1976ను పునరుద్దరి ంచాలని కోరుతూ ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటీవ్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ రాజు బట్ పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెసెంటేటివ్స్ యూనియన్ వార్షిక జనరల్ బాడీ సమావేశం నల్గొండ పట్టణంలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో యూనియాన్ జిల్లాఅధ్యక్షుడు చేరిపల్లి నిరంజన్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జనరల్ కార్యదర్శి ఐ.రాజుభట్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, సీఐటీయూ జిల్లా జాయింట్ సెక్రటరీ దండంపల్లి సత్తయ్య, రాష్ట్ర నాయకుడు కోటా సుధాకర్‌లు మాట్లాడుతూ సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976 ను పునరుద్దరించి కాపాడాలని,సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిన కు చట్టబద్ధమైన పని విధానాలను రూపొందించాలని కోరారు.మెడికల్ రిప్రజెంటేటివ్స్ గవర్నమెంట్ హాస్పిటల్స్ నందు మరియు ఇనిస్టిట్యూషన్స్‌లోపనిచేసుకునేందుకు ఉన్న అడ్డంకులు తొలగించాలన్నారు . ఆ పని చేసుకోవటం మెడికల్ రిప్రజెంటేటివ్ యొక్క హక్కుగా గుర్తించాలని తెలిపారు. మందులు, మందుల పరికరాలపై ఉన్న జీఎస్టీని తొలగించి మందుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు .డేటా యొక్క గోప్యతను కాపాడి యాజమాన్యాలకు అమ్మకాల ఒత్తిడి గురించి మెడికల్ రిప్రజెంటేటివ్స్‌ను వేధించవద్దని పేర్కొన్నారు. ట్రాకింగ్ పరికరాల ద్వారా వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించవదని అన్నార. పనిచేసే ప్రదేశాలలో ఎటువంటి అడ్డంకులు లేకుండా పనిచేసుకునే వెసులబాటు కల్పించాలని తెలిపారు.ఫిబ్రవరి 16 జరిగే సమయంలో జయప్రదం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ సబ్ యూనిట్ సెక్రటరీ రావుల రవి కుమార్, కోశాధికారి పోలా రమేష్ , మరియు కార్యవర్గం సభ్యులు , జీవన్, అనిల్, మహేష్, నరేష్, కమిటీ సభ్యులు రాంబాబు, శ్రీవారి, నాగరాజు, చందు, అఖిలేష్, తివారి, మధు, శ్రీనివాస్, రామస్వామి, పాల్గొన్నారు. అనంతరం నల్లగొండ సబ్ యూనిట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చెరుపల్లి నిరంజన్, ప్రధాన కార్యదర్శి గా రావుల రవికుమార్, కోశాధికారి గా పోలా రమేష్, ఉపాధ్యక్షులుగా సిహెచ్ మహేష్, సిహెచ్ అనిల్, సహాయ కార్యదర్శిగా పి జీవన్, సోమస్వామి ఎన్నికయ్యారు.

డీఐఈఓపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



తన స్వలాభం కోసం మాత్రమే ఉద్యోగాన్ని ఉపయోగించుకుంటూ జిల్లా ఇంటర్ విద్యా వ్యవస్థను అభాసు పాలు చేసే విధంగా వ్యవహరిస్తు జిల్లా ఇంటర్మీడియట్ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో గల మిర్యాలగూడ రోడ్డులోని ఎస్సీ బాలుర హాస్టల్లో ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా కళాశాలలో అనేక సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా ఎనాడు ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. కొంతమంది అధ్యాపకులు నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొంది విధులు నిర్వహిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. దీంతో అర్హులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా అనేక కళాశాలలో ఆధ్యాపకుల మధ్య జరుగుతున్న తగాదాలకు డిఐఈఓనే కారణమని ఆరోపించారు. ఇప్పటికీ ఒక కళాశాలకు చెందిన ప్రిన్సిపల్ సస్పెండ్ అయ్యారని, 8 మంది కళాశాలల లెక్చరర్ల పైన, ప్రిన్సిపాల్‌ల పైన ఇంటర్ బోర్డులో ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్య పూర్తిగా పడిపోతుందని, పరీక్షల సమయంలో ఒకే సెంటర్ కు ఒకే లెక్చరర్ కు వరుసగా డ్యూటీలు వేస్తున్నాడని పేర్కొన్నారు. తనకు కావలసిన అనుచరులకు ఒకచోట, తనకు గిట్టని వారికి మరొకచోట డ్యూటీలు వేస్తున్నాడని ఆరోపించారు. అనేక కళాశాలలో ల్యాబ్‌లు లేకున్నా, ప్రాక్టికల్ చేయించకున్న వారి వద్ద డబ్బులను వసూలు చేసి వదిలేస్తున్నాడని అన్నారు. ఇంటర్ విద్యా వ్యవస్థను అబాసుపాలు చేసే విధంగా వ్యవహరిస్తున్న డిఐఈఓ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కావ్య నవీన్, విజయ్, మణిశర్మ , కళ్యాణ్, రామ్, అనూష, చరణ్, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ బోధనను అందించాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థులకు ఉత్తమ బోధనను అందించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం తెలంగాణ గజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్-475 సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిం చారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదివే విద్యార్థులను అన్ని రకాల పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా చూడాలన్నారు. విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, అసోసియేషన్ అధ్యక్షులు ఈ టూరు రజనీకాంత్, రాష్ట్ర కార్యదర్శి బత్తుల సాయిలు, రాష్ట్ర నాయకులు వల్దాస్ రవి గౌడ్, శ వ్వ శ్రీనివాస్, వస్కుల నరసింహ, కె. వసురాం, జయప్రకాష్ నారాయణ, ఎస్ .శ్రీను, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. పిఆర్‌టియు టిఎస్ దేవరకొండ నియోజకవర్గం క్యాలెండర్ మరియు డైరీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేశ్వర్లు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే. చందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాళ్ళ గోవర్ధన, రాష్ట్ర కార్యదర్శి ఎం. నారాయణ సింగ్, లక్ష్మయ్య ,వెంకటేశ్వర్లు, ధర్మానాయక్, కొండయ్య, లోక్య కళ్యాణి ,భాగ్యలక్ష్మి ,జయ చౌదరి, పద్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని తొండలవాయి గ్రామంలో ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందిన మేడిపల్లి వెంకన్న కి 2000-



01టెన్త్‌క్లాస్ పూర్వ విద్యార్థులు వెంకన్న కుటుంబ సభ్యులకు ఆదివారం రూ. 68,611 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజ కవర్గ ఇన్చార్జి చింత సైదులు, మాదిగ కోట నరేష్ ,లోక్సని వెంక ట్ రెడ్డి, ఆంజనేయులు, కరుణాకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | జనవరి 29, 2024 | www.navatelangana.com

మొబైల్ షాప్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ మాలిపురం గ్రామానికి చెందిన పోతరాజు అమరేందర్ జనగాం జిల్లా దేవరుప్పుల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మొబైల్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ మహమ్మద్ హాఫీజ్, మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జమ్మిలాల్, తిరుమలగిరి మండల వాణిజ్య సెల్ అధ్యక్షులు రాపాక సోమేష్, సూర్యాపేట జిల్లా ఎం ఎస్ యు ఐ అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, నాయకులు పత్తేపురం సుధాకర్, గడ్డి దిలీప్, కంబాల రాకేష్, షేక్ రషీద్, కళ్యాణ్, పరిటాల శ్రీనివాసు పాల్గొన్నారు.

పేదింటి బిడ్డకు కేంద్ర ప్రభుత్వ ఉన్నత ఉద్యోగం

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)



మండల పరిధిలోని ఏపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రేసు యాకస్వామి కష్టపడి ఉన్నత ఉద్యోగం సంపాదించాడు. ముంబైలో కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రతిష్టాత్మక ఉద్యోగం సంపాదించిన రేసు యాకస్వామిని ఆదివారం హైదరాబాదులో సన్మానించారు. సన్మానించిన వారిలో ఆర్టిఐ మాజీ ఉమ్మడి రాష్ట్ర కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు యాదవ్ ప్రజాసంఘాల జేఏసీ ప్రెసిడెంట్ జైబోరన్నగారి నేతాజీ సుభాష్ చంద్రబోస్, అరోరా గ్రూప్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రమేష్ అరోరా ప్రజా ఉద్యమకారులు నవిలే వెంకటేష్ రైతు సంఘం అధ్యక్షులు ఏర్పుల అంజన్న యాదవ్ ఉన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని స్వామి నిరూపించారని పేదలు పేదరికం జయించాలంటే విద్య ఒకటే పరిష్కారమని అన్నారు.

మండల, జిల్లాల పునఃపరిశీలనకు కమిషన్ వేస్తాం

- **మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

నవతెలంగాణ-గరిడేపల్లి



ప్రభుత్వం మండలం,జిల్లాలను అస్తవ్యస్తంగా ఏర్పాటు చేసిందని వాటి పునఃపరిశీలనకు తమ ప్రభుత్వం ఒక కమిషన్ వేయబోతుందని అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గల ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రారంభించి ఈ విద్యా సంవత్సరానికి 75సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జరిగిన వజ్రోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వజ్రోత్సవ పైలాన్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యను సరిగా అందించలేక పోయిందని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విద్యార్థులందరికి నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ పాఠశాలల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు పాఠశాలల అభివృద్ధి కొరకు నా దగ్గరకు వస్తే ఎన్ని నిధులు అవసరం అనేది అంచనా వేసుకొని రమ్మన్నాని, వారు అంచనా వేసుకొని రాగానే నిధులు కేటాయిస్తామని అన్నారు. అంతే కాకుండా పాఠశాలలో టాయిలెట్ ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు 25లక్షలు, గ్రంథాలయం కొరకు 10లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కాగా పాఠశాల పూర్వ విద్యార్థులు చాలా రోజుల తర్వాత అందరూ ఒకే చోట కలవడం తో ఒకరినొకరు తమ సాధక, బాధకాలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా తాము చదివినప్పుడు సాధించిన విషయాలు, కలిగిన అనుభవాలు ప్రస్తుత విద్యార్థులందరితో పంచుకున్నారు. అదే విధంగా 75 సంవత్సరాలు ఆ పాఠశాల లో చదివిన అన్ని బ్యాచ్ ల విద్యార్థులు వజ్రోత్సవ కార్యక్రమానికి హాజరు కావడంతో పొనుగోడు గ్రామంలో పండగ వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ జోగు సరోజినీ పిచ్చిరెడ్డి, జిల్లా డిఆర్డిఏ పిడి సుందరి కిరణ్ కుమార్, మండల తహసీల్దార్ బండ కవిత రెడ్డి, మండల విద్యాధికారి చత్రు నాయక్, మాజీ జడ్జి మారోజు కాంతయ్య ప్రొఫెసర్ డాక్టర్ అందె సత్యం, సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, గడ్డిపల్లి గ్రామ సర్పంచ్ సుందరి నాగేశ్వర్ రావు, ఎంపీటీసీ లు మేళ్లచెరువు వెంకటరమణ, రాం మల్లమ్మ, కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు కటకం రమేష్, రంగనాథ్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ కటకం లక్ష్మీనారాయణ, వజ్రోత్సవ కమిటీ సభ్యులు గన్న లింగయ్య, సుందరి నాగయ్య, అలుగుబెల్లి లక్ష్మారెడ్డి, నక్క మట్టయ్య, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

- **బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**

నవతెలంగాణ-తిరుమలగిరి



బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు, ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు ఇంటిలో జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోను మరియు బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం త్వరలోనే రాష్ట్రంలో బీసీ కులగనన చేపడుతామని ముఖ్యమంత్రి ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. బీసీ కుల గణన ను వెంటనే ప్రారంభించాలంటే బీసీ క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని అవసరమైతే మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి బీసీ కమిషన్ ద్వారా బీసీ కులగణను ఈ లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపునే రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాలని కులగలనను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జాజుల విజ్ఞప్తి చేశారు. బీసీ కుల గణనను చేపట్టాలని ఇప్పటికే తాము ఈనెల 13వ తేదీన ఢిల్లీలో రాహుల్ గాంధీతో సమావేశమై ఈ విషయంపై విజ్ఞప్తి చేశామని, అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రెండు మార్లు స్వయంగా కలిసి బీసీ కులగనన చేయాల్సిన ఆవశ్యకతపై చర్చించామని ఆయన తెలిపారు. దాని పర్యవసానంగా ఆదివారం బీసీ కులగనను చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామం అన్నారు.ఇప్పటికే దేశంలో బిహార్ రాష్ట్రంలో కులగనను పూర్తి చేశారని,ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రస్తుతం బీసీ కులగనణ కొనసాగుతుందని, మూడవ రాష్ట్రంగా తెలంగాణలోనూ బీసీ కులగనన చేపట్టడం మంచి విషయం అన్నారు. కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని, ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు ,బీసీ నాయకులు కొత్త గట్టు మల్లయ్య , జాజుల లింగం, కాసాని శ్యామ్ యాదవ్,వంగరి బ్రహ్మం, అంబటి మహేష్ గౌడ్, తాళ్లపల్లి లింగయ్య గౌడ్, బత్తిని రాజు గౌడ్, శీలం ఉపేందర్ గౌడ్, ముద్దంగుల యాదగిరి,పులిగిల్ల యాదగిరి, మధు యాదవ్, తరుణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళకు మద్దతు ఇవ్వడం కోసమే అవిశ్వాస తీర్మాణం ఓటింగ్‌కు రాలేదు

- **చైర్ పర్సన్ పదవి కావాలని కోరితే వారు అంగీకరించలేదు**
- **ఇంటిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**
- **45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్**

నవతెలంగాణ-సూర్యాపేట



బహుజనులకు మద్దతు ఇవ్వడానికే తాను, తన భార్య 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని లు అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిఎస్పి లో చేరామని గండూరి క్రపాకర్ తెలిపారు.ఆదివారం స్థానిక తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొందరు కౌన్సిలర్‌లు తమ ఇంటిముందు విధ్వంసం చేయడం ద్వారా సూర్యాపేటలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని విమర్శించారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో సూర్యాపేట ప్రశాంతంగా వుందని వారు పేర్కొన్నారు. అగ్రవర్ణాలకు మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వడం ఇష్టం లేకనే అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వలేదని చెప్పారు. బహుజనులకు మద్దతు ఇవ్వడానికే బిఎస్పి లో చేరామని, ఏనాడు డబ్బుకు ఆశపడలేదని, తాను దళిత చైర్మన్ అన్నపూర్ణ కు మద్దతు ఇవ్వడం లో తప్పులేదన్నారు. తమ ఇంటిపై దాడి అమానుష చర్యగా అభివర్ణించారు. తమ ఇంటివద్ద కాంగ్రెస్, బిఆర్ ఎస్ కు చెందిన కొందరు కౌన్సిలర్ లు రెండు గంటల పాటు విధ్వంసం చేశారని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా తమ ఇంటిపై దాడి చేసిన వారిని శిక్షించాలని అన్నారు. సూర్యాపేటలో ప్రజాస్వామ్యం వుందా అని ప్రశ్నించారు. తన భర్త గండూరి క్రపాకర్ ఇంట్లో లేని సమయంలో వార్డు కౌన్సిలర్ అయిన తాను కుమార్తె ఇంట్లో వున్న సమయంలో ఇంటి ముందు రెండు గంటల పాటు విధ్వంసం చేసి మమ్ములను భయభ్రాంతులకు గురి చేశారని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. తాను కొండపల్లి నిఖిలను చైర్మన్ పదవికి మద్దతు ఇవ్వలేదని వారితో కలిసి క్యాంప్ కు వెళ్లలేదని, వారి నుండి ఎటువంటి డబ్బు తీసుకోలేదని చెప్పారు. విద్యానగర్ 45 వ వార్డులో ప్రజాదరణ కలిగిన నాయకుడినని, ప్రజా సేవకై స్వంత డబ్బులు ఖర్చు పెట్టాను తప్ప ఏనాడు ఎవరి వద్దా తీసుకోలేదని తెలిపారు. తాము బిఎస్పి నుండి తిరిగి బిఆర్ ఎస్ పార్టీ లో చేరతామని వారు చెప్పారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మాట్లాడుతూ దళిత మహిళను చైర్మన్ పదవి నుండి దించడానికి బిఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ లకు డబ్బు ఆశచూపి తనపై ఉసికొల్పారని, కాని వారి ప్రయత్నాలు విఫలం కావడంతో తట్టుకోలేక గండూరి పావని క్రపాకర్ ఇంటిపై దాడులు చేశారని ఆరోపించారు. అడ్డుకున్న తనపై , బిఆర్ ఎస్ పార్టీ నాయకులు వై.వెంకటేశ్వర్లు పై విచక్షణ లేకుండా దాడులు చేశారని ఆమె ధ్వజమెత్తారు. తమపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. సూర్యాపేట లో కాంగ్రెస్, బిజెపి లు ఏకమై బిఆర్ ఎస్ నాయకులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. గత పది సంవత్సరాల కాలంలో సూర్యాపేట పట్టణంలో ఏ పార్టీ నాయకుల పైనా దాడులు జరగలేదని, ప్రజలు ప్రశాంతంగా జీవించారని, కాని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత బిఆర్ ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. పోలీసులు పక్షపాతం లేకుండా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. గండూరి పావని క్రపాకర్ ఇంటిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ఆకుల లవకుశ, కౌన్సిలర్ నిమ్మల స్రవంతి పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల వేతన సవరణ చేపట్టాలి

- **రాష్ట్ర ఉపాధ్యక్షులు కే సత్తిరెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేట



గత పది సంవత్సరాలుగా ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణలు చేపట్టకపోవడంతో వేతనాలు పెరగక కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే సత్తిరెడ్డి అన్నారు. ఆర్టీసీ కార్మికుల స్థానిక సమస్యల అధ్యయనం కోసం యూనియన్ రాష్ట్ర ప్రతినిధి బృందం డిపో సందర్శనలో భాగంగా ఆదివారం సూర్యాపేట డిపో సందర్శించి కార్మికులను కలుసుకొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కే సత్తిరెడ్డి మాట్లాడుతూ 2017,2021 రెండు వేతనాల సవరణలు జరగకపోవడంతో గత పది సంవత్సరాల నుండి ఆర్టీసీ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. వెంటనే కార్మికులకు వేతన సవరణలు జరిపి ఏరియర్స్‌తోసహా చెల్లించాలని డిమాండ్ చేశారు. డిపోలలో కొత్తగా ఉద్యోగాల నోటిఫికేషన్ లేక కొత్త బస్సుల కొనుగోలు లేక కార్మికులకు తీవ్ర పని భారం పెరిగిందని అన్నారు. దీనివలన ఒత్తిడికిలోనై గుండెపోటు, ఆత్మహత్యలు చేసుకోవలసిన పరిస్థితి కార్మికులలో ఏర్పడిందన్నారు. కార్మికులకు రావలసిన సీసీఎస్ ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని, మహాలక్ష్మి పథకం అమలు ద్వారా కార్మికులకు పెరిగిన పనిభారాన్ని తగ్గించడానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని ఓటీ డ్యూటీలు రద్దు చేసి డే అవుట్, స్పెషల్‌ఆఫ్, నైట్ హాల్ట్ డ్యూటీలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ,గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన వెల్ఫేర్ కమిటీలను రద్దు పర్చి యూనియన్లని అనుమతించాలని డిమాండ్ చేశారు. సామాజిక భద్రత పథకాలైన సీసీఎస్, పీఎఫ్, ఎస్ఆర్ బీఎస్, ఎస్ బీటీ, ట్రస్టుల నుండి ఆర్టీసీ వాడుకున్న డబ్బులు చెల్లించాలని కోరారు. స్థానికంగా డిపోలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు, ఆర్టీసీ స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, డిపో అధ్యక్ష, కార్యదర్శులు గుండు. రమేష్, ఉప్పు లక్ష్మయ్య, శ్రీనివాస్ రెడ్డి,రంగు. వెంకన్న, ఉపేందర్, పిచ్చయ్య, మల్లేష్, యాదగిరి, ప్రభాకర్ జేష్ , వెంకటేశ్వర్లు, యాకమ్మ, అలివేలు,వాణీ తదితరులు పాల్గొన్నారు.

కోదండరామ్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడం పట్ల హర్షం

నవతెలంగాణ-చివ్వేంల



తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరామ్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ కల్పించడంతో తెలంగాణ జనసమితి మండల పార్టీ అధ్యక్షులు సుమన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమము ఉవ్వెత్తున సాగుతున్న క్రమము 2009లో ప్రారంభమైనప్పుడు అన్ని పార్టీలను ఒక్క తాటిపైకి తెచ్చి జేఏసీగా ఏర్పాటుచేసి తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన గొప్పవ్యక్తి ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. వారి పిలుపుమేరకే ఆనాడు ఊరు ఊర జేఏసీలుగా ఏర్పడి వారి పిలుపునందుకొని ప్రతి యూనివర్సిటీ, ప్రతి ఊరు, ప్రతి పల్లె ఉద్యమం ఉవ్వెత్తిన ఎగిసి పడిందన్నారు. వారి పిలుపు మేరకే సాగరహారం మిలియన్‌మార్చ్ అనేక రాస్తారోకోలు, బందులు, బైకాడ్లు మరియు వంట వార్పు, బతుకమ్మలు చేయడం, బోనాలు చేయడం, మొత్తం తెలంగాణ సంస్కృతిని మరొక్కసారి ప్రపంచానికి తెలియపరచిన మహామేధావి కోదండరాం అన్నారు. తెలంగాణ వచ్చేంతవరకు అనేకమంది నాయకులకు ముఖ్యంగా కేసీఆర్‌కి సలహాలు సూచనలు ఇస్తూ ఉద్యమాన్ని ముందుండి నడిపిన మహా మేధావి ప్రొఫెసర్ కోదండరాం అని వారికి ఈనాటి కాంగ్రెస్ గవర్నమెంట్‌లో ఉన్నతమైన స్థానం కల్పించి ఎమ్మెల్సీగా పదవి యిచ్చి వారి సలహాలు సూచనలు ఎంతో అవసరమని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం సంతోషకరం అన్నారు.

నాలుగో వార్డ్‌లో సీసీ రోడ్డు పనులకు ప్రారంభోత్సవం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే నాలుగో వార్డ్ లో ఆదివారం గతంలో నల్లగొండ పార్లమెంటు సభ్యుడుగా ఉన్న ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి నిధుల నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్ ఆదివారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా పూర్తిగా నాణ్యతతో చేపట్టాలన్నారు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో హుజూర్నగర్లో అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు కొత్తపల్లి శివరామరాజు బోనాల సాయి దాస శ్రీనివాసరావు చల్లా వీరయ్య గంజి శివ కొండలు తదితరులు పాల్గొన్నారు.

యాదవ ఉద్యోగ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చివ్వెంల



యాదవ ఉద్యోగ సంఘం క్యాలెండర్‌ను ఆదివారం దురాజ్‌పల్లిలోని పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవాలయంలో ఆవిష్కరణ చేశారు. అనంతరం శ్రీకృష్ణ యాదవ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తియాదవ్ మాట్లాడుతూ యాదవులందరూ ఐక్యంగా ఉండి యాదవుల విద్యాభివృద్ధికి రాజకీయ అభివృద్ధికి సామాజిక అభివృద్ధికి అందరు కృషి చేయాలని కోరారు. అనంతరం పీసీసీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తండు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా ఎదగాలంటే ప్రతి ఊరిలో యాదవుల్ని సంఘటితపరచాలన్నారు. అనంతరం సూర్యాపేట జిల్లా యాదవ ఉద్యోగ సంఘ అధ్యక్షులు మట్టపల్లి రాముయాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగ సంఘం జిల్లా కార్యదర్శి చెల్లా వెంకటేశ్వర్లు, యాదవ్ ఉద్యోగ సంఘం జిల్లా కోశాధికారి వీరబోయిన వెంకటేశ్వర్లు, మర్యాద సైదులు, విద్యావంతుల వేదిక అధ్యక్షులు వీరస్వామి, బీసీ విద్యార్థి సంఘం నాయకులు వీరబోయిన లింగయ్య, ముద్ద బిక్షపతి, చలపతిరావు, సత్యనారాయణ పిల్లె, గొట్టేటి సైదులు, దొంగరి మహేష్, బత్తుల దశరథ, భయ్యా మల్లికార్జున, అల్లి నాగయ్య, నారబోయిన వెంకట్, భయ్యా నారాయణ, మద్ది శ్రీనివాస్, బోయిన లింగయ్య వీరబోయిన నాగయ్య, మన్నే యాదగిరి, దాసరి వెంకన్న ,వేల్పుల వెంకన్న, కొమ్మ శ్రీశైలం, బత్తుల రాజేశ్వరి, పుల్లయ్య, దేవలింగం, చిన్నబోయిన కృష్ణయ్య, వీరబోయిన నాగయ్య, జాల లింగరాజు, కాల్సన్ సైదులు, మట్టపల్లి దేవలింగ, మేకల శ్రీనివాస్, ఏర్పుల లింగయ్య పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

నవతెలంగాణ-మునగాల



గుడిసె వాసులకు ఇండ్లపట్టా హక్కులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సర్వేనెంబర్ 491లో గల ప్రభుత్వ భూమిలో ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసైన్మెంట్ చట్టం 77 ప్రకారం ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే పట్టా హక్కులు కల్పించాలని చట్టం తెలుపుతుందని గుర్తుచేశారు. మునగాల మండల కేంద్రంలో ఏళ్ల తరబడి ఇల్లులేక ఒక ఇంటిలోనే నాలుగు కుటుంబాలు జీవనం గడుపుతున్నారని తెలిపారు. కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని ప్రభుత్వ భూమిలో పేదలకు ఇండ్లకు పట్టా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ భూపోరాటంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా రైతు సంఘం నాయకులు దేవర వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, గడ్డం వెంకన్న, కిన్నెర వెంకన్న, లంజపల్లి చిన్న వెంకన్న, సాల పిచ్చయ్య, నెమ్మాది పవన్, డాకూరి వీర బాబు, దర్శిని మైసమ్మ, పుట్టేటి మంగ మ్మపొట్టేటి లక్ష్మి, పాల్గొన్నారు.

బీసీలకు రుణాలు మంజూరు చేయాలి

నవతెలంగాణ-మునగాల



బీసీలకు రుణాలను మంజూరు చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత తొమ్మిదేండ్లుగా అడ్డగోలుగా ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని విమర్శించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని తెలిపారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన బీసీ నిరుద్యోగులను గుర్తించి ఆదుకోవాలని కోరారు.

మారోజు వీరన్న జయంత్యుత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ చౌరస్తాలో జనవరి 31 వ తారీఖున జరిగే మారోజు వీరన్న జయంతోత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎమోజు రవీందర్, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర హక్కుల సాధన సమితి అధ్యక్షులు మారోజు సోమాచారి, మండల ఉపాధ్యక్షులు పూసోజు సోమాచారి, గౌరవ అధ్యక్షులు యెల్సోజు దీన్ దయల్, యెల్సోజు ఉప్పలయ్య యెల్సోజు నరేష్, తిరుమలగిరి మున్సిపాలిటీ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఏమోజు మధు, ఉపాధ్యక్షులు అడ్డబొట్టు చారి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యెల్సోజు నాని, మరియు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పూసోజు రమేష్, దిగోజు పోతులూరు, ఏమోజు శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమసమాజానికి న్యాయవాదులది కీలక పాత్ర

- **బుల్లితెర నటి ఎస్‌కె రఫియా బేగం**

నవతెలంగాణ-సూర్యాపేట



సమ సమాజ నిర్మాణంలో ప్రజలకు జరుగు అన్యాయాలను సరిచేసే బాధ్యతతో పాటు న్యాయ సహాయం కల్పించుటలో న్యాయవాదులకు మాత్రమే రాజ్యాంగం కల్పించిన గొప్ప అవకాశం అని వర్ధమాన బుల్లితెర నటి ఎస్‌కె రఫియా బేగం అన్నారు. సీనియర్ న్యాయవాది టేకులపల్లి శ్రీనివాసరావు న్యాయవాద వృత్తిలో 35 సంవత్సరాలు పూర్తి చేసుకుని 36వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా శనివారం సాయంత్రం స్థానిక తన నివాసంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలైన శాసన నిర్మాణ, కార్య నిర్వహణ వ్యవస్థలో లోపాలను గమనించుతూ చట్ట ప్రకారంగా చట్టాలను అమలు చేయకుంటే తగు చర్యలు తీసుకునే అధికారం కేవలం న్యాయ వ్యవస్థ మాత్రమే ఉందన్నారు. అందులో భాగంగా న్యాయవాదులు కక్ష దారులు తరపున న్యాయం అందించడంలో చాలా కీలకపాత్ర అని ఆమె పేర్కొన్నారు. సభాధ్యక్షులుగా వ్యవహరించిన పోచంపల్లి కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ మేనేజర్ ఎం కిషన్ మాట్లాడుతూ శ్రీనివాసరావు న్యాయవాద వృత్తి ఆశయాలు మిగతా వారికి స్ఫూర్తిదాయకంగా ఉంటాయని కొనియాడారు. వారిని అదే విధంగా సమాజంలో జరుగు న్యాయపోరాటంలో వారి వంతు సహకారం అందించడంలో కీలకపాత్ర ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ప్రశాంతి వినయ్, పోచంపల్లి బ్యాంకు మహిళా సిబ్బంది, జిల్లా కోర్టు మహిళా సిబ్బంది ఆకుల ఉమా, శ్వేతారెడ్డి, పద్మజ, కవితా, సాహిత్‌రెడ్డి తదితరులు పాల్గొని ఆయన్ని అభినందించారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ లీక్‌తో త్రాగునీరు కలుషితం

నవతెలంగాణ-చిలుకూరు



మిషన్ భగీరథ పైప్‌లైన్ లీక్‌తో మండల కేంద్రానికి సరఫరా అవుతున్న త్రాగునీరు కలుషితం అవుతోంది. ఈ విషయంపై ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తెలిపినా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఏడవ వార్డులో గత ప్రభుత్వం త్రాగునీటి సమస్య లేకుండా చేయాలనే ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టి ఇంటింటికి నల్ల ద్వారా త్రాగునీటిని అందించాలని ఉద్దేశంతో పైపులైన్లను ఏర్పాటు చేశారు. ఏడవ వార్డులో గత 15 రోజులుగా పైపులైను పగిలి నీరు లీక్ అయ్యి కలుషితం అవుతూ ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరికి ఒంటిపై కురుపులు మరికొందరికి ఒంటిపై దురద చలిజ్వరం లాంటివి వస్తున్నాయని తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారుల వలన కోట్లు ఖర్చుపెట్టి ప్రవేశపెట్టిన పథకం ప్రజలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజల ఎదుర్కొనే సమస్యలకు అధికారులు ప్రజాప్రతినిధులే బాధ్యులు అవుతారని తెలిపారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
సోమవారం | జనవరి 29, 2024 | www.navatelangana.com

గొంగిడి సునీత పరామర్శ

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో చిప్పల పోచయ్య కుమారుడు చిప్పల రవి మరణించగా ఆ కుటుంబ సభ్యులను మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదివారం పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుధా గాని హరిశంకర్ గౌడ్, ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,ఎంపిటిసి ఏర్వ హేమంత్ రెడ్డి,సోలిపేట సర్పంచ్ పూడూరి నవీన్ గౌడ్, బొమ్మలరామారం ఉప సర్పంచ్ జూపల్లి భరత్, రామలింగంపల్లి గ్రామ శాఖ సల్ల రవి, నేమురి అనిల్ గౌడ్, పాల్గొన్నారు.

1986-87 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని అనుముల వెంకట్ నర్సింహారెడ్డి ఫంక్షన్ హాల్ లో 1986-1987 S.S.C క్లాస్ మేట్స్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ముందుగా చదువు నేర్పించిన గురువులకు ఘనంగా సన్మానం చేశారు . 2024 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్లాస్మేట్స్ అధ్యక్షులు గంగుల ఎల్లయ్య మాట్లాడుతూ క్లాస్మేట్ అంతా ఒక ఐక్యంగా ఉండి నిరుపేద వారికి ఆర్థికంగా, సామాజికంగా సేవ చేయాలని పిలుపునిచ్చారు. క్లాస్మేట్స్ లోని అమ్మాయిల పెళ్లయితే 5000 రూపాయలు, అబ్బాయిల పెళ్లయితే రూ. 2500 మెడికల్ స్కీం కింద రూ.10వేల కుటుంబంలో ఎవరన్నా కోల్పోయిన వారికి రూ. 2000 చొప్పున అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, కె వెంకటేశ్వర్ల రాజు, ప్రేమలత, రోహిణి, ఎల్లమ్మ ,సురేష్ ,శ్రీనివాస్, వసంత, సమతకళ్యాణి, విజయలక్ష్మీ, అజీజ్, మధు, అస్మద్దీన్, రాములు, తిరుపతి, రమేష్ ,సుధాకర్, సదానందం, బాస్కర్, మల్లేష్, చెన్నయ్య క్రాంతి కూమార్, బాల్యమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కాలుష్యం నీళ్లు.. కంపెనీలకు కృష్ణా నీళ్లా ?

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



గ్రామాలలో ప్రజలకు అందించాల్సిన కృష్ణా నీటిని కంపెనీలకు అందిస్తూ కంపెనీ వ్యర్థాలతో కాలుష్యమైన నీటిని ప్రజలకు అందిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగిర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పోచంపల్లి మండల కమిటీ సమావేశం కోట రామచంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పోచంపల్లి మండలంలోని గ్రామాలలో ఉన్న ప్రజలకు కలుషితమైన నీటిని ఇస్తూ కృష్ణా జలాల నీటిని మండల పరిధిలోని దోతి గూడెంలో గల కంపెనీలకు అందిస్తున్నారని అన్నారు మూసి ఇప్పటికే వ్యర్థ రసాయన పదార్థాలను వదులుతూ ఉండడంతో మొత్తం నీరంతా కలిసితమై ఉందని దానిమీద సైంటిస్టులు అనేక పరిశోధనలు చేయగా మీరు ప్రాంతం మొత్తం జల కాలుష్యంతో నిండిపోయిందని నీటిలో సీసం తయారయ్యి దానివల్ల చర్మవ్యాధులు కిడ్నీ వ్యాధి గుండె వ్యాధులు అనేక వస్తున్నాయని వస్తున్నాయని లో సైంటిస్టులు చెప్పినా కూడా ఏమాత్రం పట్టించుకోకుండా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు కృష్ణ గోదావరి జిల్లాలను అందించాలని గ్రామాలలో ఇంటింటికి పేరుకేనల్ల కలెక్షన్లను ఇచ్చారు కానీ గ్రామ ప్రజలకు అందించవలసిన నీరును నేరుగా కంపెనీలకు అందిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు వెంటనే సంబంధిత అధికారులు స్పందించి గ్రామాలకు కృష్ణ గోదావరి జలాల నీరును వెంటనే అందించాలని వారు డిమాండ్ చేశారు వీటితో పాటు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజి రెడ్డి మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు గూడూరుబుచ్చిరెడ్డి . చాలా మధు మండల కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సభ్యత్వ బీమా చెక్కు పంపిణీ

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని ఏదుళ్లగూడెం కు చెందిన మునుకుంట్ల బాలశెట్టి గౌడ్ ఇటీవల మృతిచెందడంతో వారికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో పార్టీ నుండి మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును ఆదివారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి సహకారంతో మండలంలోని నాతాళ్లగూడెంకు చెందిన డ్రైవింగ్ లైసెన్స్ లేని 21 మంది యువతకు ఆయన స్వంత నిదులతో ఏర్పాటు చేసిన లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంతం శ్రీనివాస్, ఎంపీటీసీ మోటె నర్సింహా, గ్రామ శాఖ అధ్యక్షులు వీరమల్ల బాలేశ్వర్, మాజీ ఎంపిటిసి ఉద్దగిరి భాస్కర్, మోటే లింగ స్వామీ, సైదులు, భరత్, వీరమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు లక్షరూపాయల విరాళం

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట ఉన్నత పాఠశాల 1977 - 78 ఎస్. ఎస్. సి. చదివిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న, క్రమశిక్షణ నేర్చుకున్న పాఠశాలకు లక్ష రూపాయలు ప్రకటించి ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డికి అందజేశారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. పాఠశాలకు అవసరమైన సదుపాయాలను కల్పించుకొని ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు మరింత నాణ్యమైన క్రమశిక్షణ విద్యను వారు కోరారు. రాజపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు అంతేకాకుండా తమకు గురువులకు రుణపడి ఉంటామని అన్నారు. పాఠశాల స్థాయిలో మంచి స్నేహితులు లభించారని, 56 సంవత్సరాల నుండి కలసి శుభ, అశుభ కార్యక్రమాలకు కూడా హాజరవుతున్నట్లు ఒకే కుటుంబంగా కొనసాగుతున్నట్లు చెప్పారు. తోటి స్నేహితులకు అవసరమైన సహాయం సహకారం కూడా అందించుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి వెంకటేశం, డి. సుదర్శన్, అరె బాలస్వామి, సత్యలక్ష్మి, విజయలక్ష్మి, లలిత, తిరుపతి రెడ్డి తదితరులు వున్నారు.

క్రీడా ప్రాంగణంను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-అడ్డగూడూరు

యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అడ్డ గూడూరు మండలం ధర్మారం గ్రామంలో క్రీడా ప్రాంగణాన్ని, సీసీ రోడ్లను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, గ్రామ సర్పంచ్ శీలం జ్యోతి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు మున్సిపాలిటీలో పూరించిన శంఖారావం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు (పురపాలక సంఘం) మున్సిపల్ చైర్మన్ వసుపరి శంకరయ్య పైన శనివారం జరిగిన అవిశ్వాసం వీగిపోవడంతో, విజయంతో చైర్మన్ శంఖారావం పూజించినట్లయింది. కాంగ్రెస్ 2 , బిజెపి 1,బిఆర్ఎస్ కు చెందిన కౌన్సిలర్లు అవిశ్వాసం కోరుతూ జిల్లా కలెక్టర్ హనుమంత్ కె. జెండగే ని కలవగా, యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్డీవో అమరేందర్ శనివారం పురపాలక సంఘం కార్యాలయంలో తీర్మానం కొరకు కౌన్సిలర్ సభ్యుల సమావేశం నిర్వహించారు. అవిశ్వాస తీర్మానంలో బల నిరూపణ కొరకు పూర్తి కోరం కౌన్సిల్ సభ్యులు హాజరు కాకపోవడంతో, రెండు గంటల వరకు వాయిదా వేశారు. కలెక్టర్ హనుమంతు కె జెండాగే ఉత్తర్వుల మేరకు , చైర్మన్ కుర్చీ కోసం మేజర్ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం కోరారు. మధ్యాహ్నం 2 గంటలకి సైతం పూర్తిస్థాయిలో సభ్యులు హాజరు కాలేదు. ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు సమావేశం ఏర్పాటు చేయగా, మున్సిపల్ చట్టం ప్రకారం 8 మంది సభ్యులు హాజరు కావాల్సి ఉండగా, 11 గంటల 40 నిమిషాల పాటు వేచి ఉన్నప్పటికీ, కేవలం ఐదుగురు సభ్యులు ఒకటో వార్డు సిహెచ్ సునీత,మూడో వార్డు బేతి రాములు, 4వ వార్డు, గుత్త సమంత రెడ్డి, సంగు భూపతి, ఐదవ వార్డు హాజరయ్యారు. మధ్యాహ్నం 2 గంటల అనంతరం సభ్యులు ఎవరు హాజరు కానందున సమావేశం ముగింపు జరిగిందని, ఆర్డిఓ అమరేందర్ అవిశ్వాసం వి గిపోయినట్లు విలేకరులకు చెప్పాల్సి వచ్చింది. చెప్పారు. కమిషనర్‌కు కలెక్టర్ ఆవిషయం రాతపూర్వకంగా వివరించడం జరుగుతుందన్నారు. అవిశ్వాస తీర్మానం వేగిపోయినట్లేనా అని విలేకరులు ప్రశ్నించగా ఈ అంశంపై తిరిగి చర్చ ఉండదని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ పదవి కేవలం 10 నెలల పాటే నడువుండడంతో అవిశ్వాసం పై జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఎట్టకేలకు కథ సుఖాంతమైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి , గొంగిడి సునీత దంపతులు టిఆర్ఎస్ కౌన్సిల్ సభ్యుల ని బుజ్జగించే క్రమంలో విజయవంతమయ్యారు. ఇప్పటికైనా పాలకపక్షం ఆలేరు పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

జెడ్పీ చైర్మెన్ సందీప్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ చైర్మన్ ఎలిమినేట్ సందీప్ రెడ్డి జన్మదిన వేడుకలు సందీప్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని నిరుపేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎలిమినేటి సందీప్ రెడ్డి, యువసేన జిల్లా అధ్యక్షులు డొప్ప వెంకటేష్, నాయకులు యాట కుమార్, బచ్చు వెంకటేష్ పాల్గొన్నారు.

రోడ్డు పక్కనే ఇటుక బట్టీలు

- వాయు కాలుష్యంతో ప్రయాణికుల పరేషాన్

నవతెలంగాణ-బొమ్మలరామారం



రోడ్డు పక్కనే ఇటుక బట్టీలు ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బొమ్మలరామారం మండలంలో ఇటుక బట్టీల వ్యాపార మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగా సాగుతుంది. మండల కేంద్రం నుంచి చీకటిమామిడి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపున, చీకటి మామిడి నుండి మర్యాల రోడ్డు వరకు రహదారులకు ఆనుకొని ఉంది.ఇటుక మట్టిని యాజమాన్యం తీసి రోడ్డు పక్కనే గుట్టలు మాదిరిగా పోసి ఉండడంతో బట్టీల నిర్వహణతో వెలువడే దుమ్ము,పొగ,వాయు కాలుష్యంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.బట్టీలో ఇటుకలను కాల్చేందుకు ఉపయోగించే కర్రలు, నల్ల బొగ్గు, ఉక్కు పొడి, మండించడంతో పొగ విస్తరించి ప్రయాణీలకు ఇబ్బందులకు గురిచేస్తున్నది. అంతేకాకుండా ఒక ఇటుక తయారీ కోసం చెరువు, కుంటల నుంచి తెచ్చి మట్టి రహదారిపై గుట్టులగా పడి ప్రమాదాలకు కారణం అవుతుంది. మట్టి రవాణాకు భారీ టిప్పర్లను వినియోగించడంతో రోడ్డు అంతా పూర్తిగా గుంతలుగా మారింది. రోడ్డు పక్కనే బట్టీలు పెట్టడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. రోడ్డు అంతా పొగతో కమ్ముకపోవడంతో వాహనదారులకు ఎటుపోవాలో అర్థంకాక తికమక పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు పక్కనే ఉన్న బట్టీలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. ఇటుక బట్టీలను దూర ప్రాంతాలకు తరలించడం, రోడ్డు సమీపంలో ఇటుక బట్టీలకు సేఫ్టీ కవర్లను ఏర్పాటు చేసి కాలుష్యముని నివారించాల్సి ఉన్నది.

తాగునీటి సరఫరా వద్ద అపరిశుభ్రత

- పట్టించుకోని పౌండేషన్ నిర్వాహకులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండల కేంద్రంలో నాంది ఫౌండేషన్ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తాగునీటి ఆరో ప్లాంట్ వద్ద అపరిశుభ్రత వాతావరణం నెలకొంది.గ్రామ పంచాయతీ భవనం ప్రక్కన కమ్యూనిటీ హాల్ వద్ద ప్రజల తాగునీటి అవసరాల కోసం నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్వో (మినరల్ వాటర్ ప్లాంట్) ఏర్పాటు చేశారు.పేరుకు మినరల్ వాటర్ ప్లాంట్ యే కానీ పరిసర ప్రాంతమంతా అశుభ్రత మయమైందని పలువురు ప్రజల ఆరోపిస్తున్నారు.నీటి కుళాయి ముందు నీరు చేరి మురికి గుంటలుగా ఏర్పడి మొత్తం బురద మాయమైందని ప్రజల ఆరోపిస్తున్నారు.నాంది ఫౌండేషన్ నిర్వాహకులు ప్లాంట్ మెయింటెనెన్స్ కోసం నియమించిన వారు కనీసం పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. మురికి నీరు మీద వాలిన ఈగలు దోమలు ప్రజలు పట్టుకునే మినరల్ వాటర్ పై వాలే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఫౌండేషన్ నిర్వాహకులు తాగునీటి ప్లాంట్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేటట్లు చూడాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

నేడు రామన్నపేటలో ఎమ్మెల్యే వేముల పర్యటన

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 29న సోమవారం మండలంలోని వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం నిర్వహించనున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు పట్టణంలోని రామన్నపేట గ్రామపంచాయతీ నూతన కార్యాలయంను ప్రారంభించి, అనంతరం పట్టణంలోని వంజరి వాడలో ఐదు లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డుకు, మండలంలోని కొత్తగూడెం గ్రామంలోని ఐదు లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డుకు, ఉదయం 11:30 గంటలకు నిదానపల్లి గ్రామంలో ఐదు లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డుకు శంకుస్థాపన, నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం సముదాయాన్ని ప్రారంభించనున్నారన్నారు. రామన్నపేట మండల జడ్పిటిసి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు, మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ తదితరులున్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ రామన్నపేట



మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ మేకల దుర్గయ్య కుమార్తెల, కుమారుడి నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో ఎంపీటీసీలు ఎండి రెహాన్ మాదూరి జ్యోతి రామ్ చందర్ రావు, ముని పంపుల గ్రామ సర్పంచ్ యాదాసు కవిత యాదయ్య, నిధాన్ పల్లి సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి, వివిధ పార్టీల నాయకులు రచ్చ లక్ష్మణ్, ఎండి అక్రమ్, మేకల కృష్ణయ్య, జల్లెల పెంటయ్య, భావాండ్లపల్లి బాలరాజు, రాపోలు ప్రభాకర్, పాండురంగా చారి, కంభంపాటి శ్రీనివాస్, అంజయ్య మేడి ముకుందం, రచ్చ రమేష్ తదితరులు ఉన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదగిరికి ఘన సన్మానం



నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరశారపు యాదగిరిని, ఆలేరు మండల యువజన సభ్యులు ఆదివారం ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.శాలువతో ఘనంగా సన్మానించారు. ఇటీవల ఆలేరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా ఎన్నికైన ఉట్కూరి సురేష్ కి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్ ,జనరల్ సెక్రెటరీ కర్రే అజయ్ కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కాంద్రాజు శివశంకర్జి,ల్లా యూత్ నాయకుడు పర్రే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణన పట్ల ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం



నవతెలంగాణ-రాజాపేట

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల వ్యవధిలోనే బిసి కులగణను చేపడతామని ఎన్నికల హామీ నేపథ్యంలో శనివారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ శాఖల సమీక్ష సమావేశంలో బీసీ కుల గణన కోసం వేగవంతంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు జనాభా లెక్కలు లేకపోవడం మూలంగా అనేక దశాబ్దాలుగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికే దేశంలో బీహార్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు బీసీ కుల గణనను ప్రారంభించాయన్నారు. అదే తరహాలో తెలంగాణ ప్రభుత్వం కూడా బీసీ కమిషన్ ద్వారా బీసీ కులగలను వేగవంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. వెనుకబడిన వర్గాలకు సంబంధించి స్పష్టమైన గణాంకాలు వచ్చిన తర్వాతనే జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించి గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ మరియు వివిధ ఉద్యోగ పరీక్షల నోటిఫికేషన్లు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బిసి మంత్రులతో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి బీసీల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిశెట్టి సురేష్, రంగ నరేష్ గౌడ్, రాంగొల్ల శ్రీను, పెద్దోళ్ల ప్రభాకర్, వరిమట్ల కనకయ్య, పుల్లంగారి శేషాద్రి, కాకల్ల భరత్ తదితరులు పాల్గొన్నారు.

గోల్డెన్ యూత్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ గోల్డెన్ యూత్ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. అధ్యక్షులుగా ఎండి ముషీర్ ఉపాధ్యక్షులుగా ఎండి జమీర్,సయ్యద్ జమాలుద్దీన్,లియాకత్ కార్యద ర్శిగా సయ్యద్ అప్సర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 20 వార్డు కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్ టిడిపి మండల అధ్యక్షులు ఎండి హన్ను బాయ్,చోటే భాయ్,ఎజాస్,వహీద్ భాయ్,ఇబ్రహీం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్షులు ఎండి ముషీర్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ముస్లిం పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రఫీక్,షరీఫ్,శఫమాత్,కరీం,ఆసిఫ్, ఆరిఫ్,అమీర్ ఖాన్,షఫీ,కౌశిక్,తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కూరెళ్లకు ఘన సన్మానం



నవతెలంగాణ రామన్నపేట

భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాహిత్యంలో విశిష్ఠ సేవలను గుర్తించి డా. కూరెళ్ళ విఠలాచార్యకు పద్మ శ్రీ పురస్కారం ప్రకటించిన సందర్భంగా శుక్రవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో ఆయన స్వగృహంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నాయకులు కూరెళ్లను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ తన ఇంటినే గ్రంథాలయంగా మార్చి దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన, జీవితాన్నే సాహిత్యానికి అంకితమిచ్చిన డా.కూరేళ్ళ విఠలాచార్య ఈ ప్రాంత వాసులు కావడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. దేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ లభించడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెణటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, గ్రంథాలయ చైర్మన్ కూరేళ్ళ నరసింహ చారి, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, ఎంపిటిసి ఎర్రోళ్ళ లక్ష్మమ్మ, నాయకులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, గాదె నరేందర్, గొరిగె సోములు, కందుల హనుమంతు, బర్ల బాబురావు, ఆవనగంటి నగేష్, స్వామి, పిట్టల శ్రీనివాస్, పల్లె సత్యం తదితరులు పాల్గొన్నారు.

కూరెళ్లను సత్కరించిన మాజీ ఎంపీ బూర



దాశరథి పురస్కార గ్రహీత, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా మండలంలోని వెల్లంకి గ్రామంలో ఆదివారం భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ విఠలాచార్యులు సత్కరించి, ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వార్షిత్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బందరపు లింగస్వామి, నకిరేకల్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, నకిరేకల్ అసెంబ్లీ కో- కన్వీనర్ మాదురి ప్రభాకర్ రావు, వెల్లంకి బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జీ తాటిపాముల లింగస్వామి గౌడ్, బిజెవైయం రామన్నపేట మండల అధ్యక్షులు అక్కేనపల్లి సైదులు, వెల్లంకి బిజెపి నాయకులు మధు, బిజెవైయం యువ నాయకులు హరిష్, శ్రీకాంత్, మణిల్, వేంకటేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీ అవార్డు డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా వెల్లంకి గ్రామానికి చెందిన పలువురు గ్రామస్థులు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ పాశం రాంరెడ్డి, కణతల రాజశేఖర్ రెడ్డి, పాశం సతీష్ రెడ్డి, పాశం నవీన్‌రెడ్డి, ఠాగూర్ రమేష్‌సింగ్, పోచబోయిన శివ, పాశం దీక్షిత్, గంటా శశాంక్, పల్లె వెంకటేశం తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సతీమణి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్



తుర్కపల్లి మండల పరిధిలోని గంధమల్ల శివారులో గల మదనదుర్గ దేవాలయంలో ఆదివారం ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత , పదవ తరగతి స్నేహితులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో గంధముల గ్రామంలో స్నేహితులతో కలిసి ప్రచార నిర్వహించినప్పుడు మదన దుర్గ దేవాలయం వద్ద మొక్కుకున్నట్లు తెలిపారు. మొకులో భాగంగా ఈరోజు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి స్నేహితులు శ్రీలత, కవిత, నవనీత, సబితా, జంగమ్మ, వాణి, నల్లమాసు బలరాం, పాక జహంగీర్ యాదవ్, కస్తూరి రమేష్, గడసాందుల పాండు,గడసాందుల కృష్ణ,ఈరబోయిన మహేష్, పాక నగేష్, చిన్నం దానయ్య, రవి, సత్తయ్య, పందు రంగం, సిరికొండ శ్రీను, ప్రభాకర్, సిరికొండ అశోక్, మాటూరి నాగరాజు లు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండలంలోని లింగంవారిగూడెం నుండి దేవిరెడ్డిగూడెం 4కి.మీ వరకు బిటి రోడ్డు నిర్మించాలి కోరుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ పల్లె సరళ, పల్లె శేఖర్ రెడ్డి, బచ్చనగోని గాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు గ్రామస్తులు ఉన్నారు.

నేడు సీపీఐ(ఎం) పట్టణ విస్తృతస్థాయి సమావేశం



నవతెలంగాణ-చౌటుప్పల్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జరిగింది.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) చౌటుప్పల్ పట్టణ కార్యదర్శి బండారు నరసింహ మాట్లాడుతూ జనవరి 29 సోమవారం ఉదయము 10 గంటలకు పద్మావతి ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ మున్సిపల్ విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి పార్టీ సభ్యులు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జాంగీర్ హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ గౌడ్ కౌన్సిలర్ దండ హిమబిందుఅరుణ్ కుమార్ నాయకులు ఆకుల ధర్మయ్య,బత్తుల దాసు, బావండ్లపల్లి స్వామి,ఎర్ర ఉషయ్య,చీకూరి ఈదయ్య, నెల్లికంటి నరసింహ యువజన సంఘం నాయకులు తూర్పునూరు మల్లేశం,మోగుదాల రాములు,గంజి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతి

రాజాపేట:యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో సేవలందిస్తున్న ఆలయ ఉద్యోగులు గట్టు శ్రవణ్ కుమార్ గుప్తా తన తండ్రి గట్టు నర్సింగరావు గుప్తా జ్ఞాపకార్థం, అదేవిధంగా జాతోత్ శంకర్ నాయక్ తండ్రి దత్రు నాయక్ జ్ఞాపకార్థం సాంస్కృత పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. ఆలయ ఈవో రామకృష్ణారావు చేతుల మీదుగా ఇట్టి బహుమతిని విద్యార్థులకు అందజేయగా వారు కృతజ్ఞతలు చెప్పారు. ఆలయ ఈవోతో పాటు తోటి ఉద్యోగులు అధికారులు కూడా గట్టు శ్రవణ్ కుమార్, శంకర్ నాయకులకు ప్రత్యేకంగా అభినందించారు.

ఎస్‌పీఆర్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలో చెకుముకి సైన్స్ సంబురాల్లో భాగంగా శనివారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో స్థానిక ఎస్పీఆర్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఆ పాఠశాల కరస్పాండెంట్ బి.కన్నయ్య గౌడ్ తెలిపారు. 8వ తరగతి చెందిన ఎన్.లినిత్, 9వ తరగతికి చెందిన జి.ఖ్యాతి , 10వ తరగతికి చెందిన ఎన్.మనిసాయిలు మండల ఫస్ట్ తో జిల్లాస్థాయి పరీక్షకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, విజినరీ శ్రీపతి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

హస్తకళా సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నవతెలంగాణ-చింతపల్లి



గత 15 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన కుర్మపల్లి యువకులు పోలోజు రాఘవేంద్ర, దార్ల అరవింద్ వారి కుటుంబాలను పరామర్శించి ఈశ్వరి మాత విశ్వకర్మ హస్తకళా సంఘం మీర్పేట్(కుర్మపల్లి) ఆధ్వర్యంలో శనివారం బాధిత ఇరు కుటుంబాలకు 25,000రూపాయల చొప్పున 50వేల రూపాయలు అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు మనో ధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దార్ల రాజేష్ చారి, ఉపాధ్యక్షుడు దార్ల శ్రీనివాస్ చారి ,జయబ్రహ్మం చారి, పోలోజు శ్రీనివాసచారి ,తోట రామాచారి, బాలబ్రహ్మం , గన్నోజు సంతోష్ చారి ,పెరికేటి రాంప్రసాద్ , ఎంపీటీసీ ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం, మరియు గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది..

ఇంటర్ విద్యాధికారిని సస్పెండ్ చేయాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మిర్యాలగూడ



జిల్లా జూనియర్ కళాశాల విద్యాధికారి నిర్లక్ష్యంపై ఆదివారం మిర్యాలగూడలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా నాయక్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా లో ఇంటర్ విద్యా వ్యవస్థను డిఐఈవో పూర్తి గా ప్రభుత్వ జూనియర్ కళాశాల మూత పడడానికి కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. జిల్లా లో దొంగ సర్టిఫికెట్లతో అనేకమంది ఉద్యోగులు రెగ్యులర్ అయ్యి విధులు నిర్వహిస్తున్నా వారి పైన ఏ చర్యలు లేవని విమర్శించారు. దీనివల్ల నిజమైన సర్టిఫికెట్లు ఉన్నవారు బదనామవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎంతో గొప్ప చదువులు చదివిన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని, అనేక ప్రభుత్వ కళాశాలలో జరుగుతున్న తగాదాలకు డీఐఈఓనే కారణమన్నారు. ఎనిమిది కళాశాలలో లెక్చరర్లు పైన ప్రిన్సిపాల్ ల పైన బోర్డులో ఫిర్యాదులు ఉన్నాయని, వీరు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏటేటా ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థుల సంఖ్య పూర్తిగా పడిపోయిందన్నారు. అవసరం లేని చోట ఖాళీలకు అనుమతి రాయడం. ఏ సౌకర్యాలు లేని, కనీస విద్యార్థులు లేని ఎన్నో కాలేజీలకు అనుమతిని ఇస్తున్నారని ధ్వజమెత్తారు. గృహంలో కాలేజీ నడపొద్దని నిబంధన ఉన్న బహిరంగంగా అనుమతిని ఇస్తున్నారని చెప్పారు. కొన్ని కాలేజీల వాళ్లు డిఐఈఓ కి ఇవ్వాలని ప్రతి విద్యార్థి నుంచి ఇంత అని లెక్కగట్టి వసులుచేస్తున్నారని విమర్శించారు. పరీక్షల సమయంలో ఒకే సెంటర్ కు ఒకే లెక్చరర్ ను వరసగా డ్యూటీలు వేస్తున్నారని. తన అనుచరులకు కావలసిన చోట. తనకు గిట్టని వారికి మరొక చోట డ్యూటీలు వేస్తున్నారని ఆరోపించారు. ప్రాక్టికల్ పరీక్షలలో అనేక కాలేజీలలో ల్యాబ్స్ లేకున్నా, వాళ్ల ప్రాక్టికల్స్ చేయించకున్నా వారి వద్ద లంచాలు పుచ్చుకొని వదిలేస్తున్నారని చెప్పారు. కేవలం నామమాత్రంగా తిరుగుతూ తన స్వలాభం కోసం మాత్రమే ఉద్యోగాన్ని ఉపయోగిం చుకుంటూ జిల్లా ఇంటర్ విద్యా వ్యవస్థను అభాసు పాలు చేసే విధంగా వ్యవహరిస్తు న్నారన్నారు. డిఐఈఓ ను వెంటనే విధుల నుంచి తొలగించా లన్నారు. విచారణ చేస్తే మేము ఆ విచారణలో నిజాలను అందిస్తా మని, లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో వదుద్, బిందు, కళ్యాణ్, రిహాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-శాలిగౌరారం



ప్రభుత్వ విద్య ప్రజల ఎజెండగా ఉన్నప్పుడు మాత్రమే ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం అవుతుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం రోజు నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలోనీ సిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా శాఖ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎడ్ల సైదులు మాట్లాడుతూ..గత ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సమాజంలోని ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు ఎర్రజెండా ఉపాధ్యాయ సంఘాలతోనే సాధ్యమవుతుందని, ఆయన అన్నారు టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఉద్యమాలకు, పోరాటాలకు పేరుగాంచిందని,గత ప్రభుత్వ ఎమ్మెల్సీలు పైరవీపత్రాలను వెంటేసుకొని తిరిగే వారని అన్నారు. విద్యాపరమైన అంశాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని, ప్రభుత్వ పాఠశాలలపై ఎమ్మెల్సీ నర్సిరెడ్డి వ్రాసిన పుస్తకం చాలా బాగుందని వేముల వీరేశం కొనియాడారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ రాములు, రాష్ట్ర కార్యదర్శులు రాజశేఖర్ రెడి జి నాగమణి, టిపిపిఆర్పి రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమూర్తి ,టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి , టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనిల్ కుమార్, ఎన్ సోమయ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల వేతన సవరణ చేపట్టాలి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



గత పది సంవత్సరాలుగా ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణలు చేపట్టకపోవడంతో వేతనాలు పెరగక కార్మికులు తీవ్ర అందోళనలో ఉన్నారని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే సత్తిరెడ్డి అన్నారు. ఆర్టీసీ కార్మికుల స్థానిక సమస్యల అధ్యయనం కోసం యూనియన్ రాష్ట్ర ప్రతినిధి బృందం డిపో సందర్శనలో భాగంగా ఆదివారం నలగొండ డిపో సందర్శించి కార్మికులను కలుసుకొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కే సత్తిరెడ్డి మాట్లాడుతూ 2017,2021 రెండు వేతనాల సవరణలు జరగకపోవడంతో గత పది సంవత్సరాల నుండి ఆర్టీసీ కార్మికుల వేతనాలు పెరగలేదని అన్నారు. వెంటనే కార్మికులకు వేతన సవరణలు జరిపి ఏరియర్స్ తో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. డిపోలలో కొత్తగా ఉద్యోగాల నోటిఫికేషన్ లేక కొత్త బస్సుల కొనుగోలు లేక కార్మికులకు తీవ్ర పని భారం పెరిగిందని అన్నారు. దీనివలన ఒత్తిడికి లోనై గుండెపోటు, ఆత్మహత్యలు చేసుకోవలసిన పరిస్థితి కార్మికులలో ఏర్పడిందని అన్నారు. కార్మికులకు రావలసిన సిసిఎస్ ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని, మహాలక్ష్మి పథకం అమలు ద్వారా కార్మికులకు పెరిగిన పనిభారాన్ని తగ్గించడానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ,సామాజిక భద్రత పథకాలైన సిసిఎస్, పిఎఫ్, ఎస్ ఆర్ బి, ఎస్ బి టి, ట్రస్టుల నుండి ఆర్టీసీ వాడుకున్న డబ్బులు చెల్లించాలని కోరారు. స్థానికంగా డిపోలలో విశ్రాంతి గదులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నలగొండ డిపో గౌరవాధ్యక్షులు , సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నలగొండ రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ, కార్యదర్శి బత్తుల సుధాకర్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ ,ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు ఎం చంద్రమౌళి, కె శ్యాంసుందర్, నరసింహయ్య జ్యోతి మమత పాల్గొన్నారు.

బీసీ కులగణన చేస్తామన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ-మిర్యాలగూడ



త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగనన నిర్వహిస్తామని నిన్న రాష్ట్ర సచివాలయంలో జరిగిన బీసి, మైనార్టీ సంక్షేమ శాఖల సమీక్ష సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోను,బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం త్వరలోనే రాష్ట్రంలో బీసీ కులగనన చేపడుతామని ముఖ్యమంత్రి ప్రకటించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. బీసీ కుల గణన ను వెంటనే ప్రారంభించాలంటే బీసీ క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని అవసరమైతే మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి బీసీ కమిషన్ ద్వారా బీసీ కులగణను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. బీసీ కులగనను చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామం అన్నారు.ఇప్పటికే దేశంలో బిహర్ రాష్ట్రంలో కులగనను పూర్తి చేశారని,ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రస్తుతం బీసీ కులగనణ కొనసాగుతుందని, మూడవ రాష్ట్రంగా తెలంగాణలోనూ బీసీ కులగనన చేపట్టడం మంచి విషయం అన్నారు కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని, ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా విడుదల చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, శ్రీనివాస్, నరేందర్, శివ, ఏడుకొండలు, గణేష్, సాయిరాం, మురళి, వంశీ, మణి, మధు, శ్లోపి, రవితేజ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణం కల్పించాలి

నవతెలంగాణ-చండూరు

ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణం కల్పించడమో పార్లమెంటు ఎన్నికల్లో ప్రతిపక్ష ప్రయాణం చేయడమో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కారే తేల్చుకోవాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. ఆదివారం చండూరు మండలంలోని కస్తాల గ్రామంలో నిర్వహించిన సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే వికలాంగుల సంక్షేమానికి పాటుపడతామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లోపు 76 ఏళ్ల నుంచి రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేయకుంటే రేవంత్ రెడ్డి సర్కార్ పై పంచాయతీలో వికలాంగుల వాటా తెల్చేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. వికలాంగుల పెన్షన్ వచ్చే ఫిబ్రవరి నెల నుంచే 6 వేలు ఇవ్వాలని, మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన మాదిరిగానే రేవంత్ రెడ్డి సర్కార్ వికలాంగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన మాదిరిగా రాష్ట్రంలో 21 రకాల వికలాంగులకు వైకల్య ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కస్తాల గ్రామ శాఖ అధ్యక్షుడు దోనాల సత్తిరెడ్డి, సంఘం మండల అధ్యక్షుడు ఆకారపు వెంకన్న , కొల్లూరి ఈదయ్య బాబు, బొమ్మరగోని శ్రీకాంత్, ముత్తయ్య ఈదా పరమేష్ పాల్గొన్నారు.

'లక్ష్యం సాధించే వరకు విశ్రమించొద్దు'

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



మాదిగల అంతిమ లక్ష్యమైన ఎస్సి ఏబిసిడి వర్గీకరణ లక్ష్యం సాధించే వరకు విశ్రమించొద్దని మాదిగ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్, డాక్టర్ ఎం. కృష్ణయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పిఆర్టియు భవనంలో మాదిగ ఉద్యోగ సమైక్య జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సుమారు 30 ఏళ్లగా వర్గీకరణ కోసం మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ఉద్యమిస్తున్న విషయం అందరికీ తెలిసిందే నన్నారు. మన లక్ష్యం చివరి దశకు చేరిందని ఈ క్రమంలోని మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. దానికోసం మాదిగ ఉద్యోగులుగా ఉద్యమానికి వెన్ను దన్నుగా నిలుస్తూనే మనం కూడా క్రియాశీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. దానికోసం మరింత ఐక్యతతో కలిసి పనిచేసిన అవసరాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు గారు, కంది కంటి అంజయ్య గారు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న గారు, చింత జాన్ విల్సన్ పాల్వాయి వెంకన్న, రమణ భార్గవ్,గట్టు మల్లన్న,బొజ్జ వేణుగోపాల్, వాస్కుల సత్యనారాయణ లంకపల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నూతన కమిటీఎన్నిక

మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా కమిటీ గౌరవాధ్యక్షులుగా ఊదరి వెంకటేశం, అధ్యక్షులుగా మామిడి సైదులు, కార్యనిర్వాహక అధ్యక్షులు వంటల ఆనంద్ బాబు, పులి కంటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి వడ్డే రాజు, అదనపు ప్రధాన కార్యదర్శి చింత యాదగిరి, కోశాధికారి పండుల గోపాల్, ఉపాధ్యక్షులు ఎర్ర వెంకటనారాయణ, చిట్యాల జానయ్య , ముడి అంజయ్య, జీడిమల్ల రమేష్, గద్దపాటి లక్ష్మణ్, జాయింట్ సెక్రెటరీ బొంగరాల సాగరయ్య, ఎర్ర దశరథ, మామిడి లింగస్వామి, ప్రచార కార్యదర్శి గ్యార శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



ఏరియా ఆసుపత్రికి వీల్‌చైర్ బహూకరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

సిపిఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ మహమూద్ జ్ఞాపకార్థం అతని తనయులు ఎండి అంజాద్, హైమద్ ల సహకారంతో డయాలసిస్ పేషెంట్ల కొరకు వీల్ చైర్లు బహుకరించారు అట్టి వీల్ చైర్ ను మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆదివారం ఆసుపత్రి సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ సిపిఎం సీనియర్ నాయకులు పేద ప్రజల కోసం ఎంతో పోరాటాలు చేశారని డయాలసిస్ ఎంతో ఇబ్బందులు పడుతున్న స్వతహాగా ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ చేసుకునే విషయంలో ఇబ్బందులు పడ్డారని తెలిపారు ఎంతో మంది రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏరియా ఆసుపత్రికి వస్తున్నారని మొదటి అంతస్తులో డయాలసిస్ సెంటర్ ఉండటం వల్ల రోగులు మెట్లు ఎక్కలేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మహమూద్ కుమారులు రోగుల కోసం వీల్ చైర్ ను అందజేసినట్టు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా డయాలసిస్ మిషన్లు ఎక్కువగా అందుబాటులో ఉంచి రోగులకు వైద్య సేవలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా నాయకుడు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్, డివైఎఫ్ఐ నాయకులు ఎస్ఎఫ్ఐ నాయకులు సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అడిషనల్ డైరెక్టర్

నవతెలంగాణ-నల్లగొండటౌన్



తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను చేనేత జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ పప్పుల వెంకటేశం, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఎం వెంకటేశంలు హైదరాబాద్ చేనేత భవన్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత వృత్తి పరికరాలు, వృత్తి నైపుణ్యాన్ని, వారు చేసిన పోరాటాలను గుర్తు చేస్తూ క్యాలెండర్ రూపొందించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో చేనేత కార్మికుల జీవితాలలో వెలుగులు నింపడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్‌లి మాట్లాడుతూ గత పాలకుల చిన్న చూపుతో చేనేత సహకార సంఘాలు ఎన్నికలు జరగకపోవడంతో నిధులు లేక వస్త్రాలు అమ్ముడు పోక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. చేనేత బీమా ,చేనేత మిత్ర, త్రిఫ్ట్ పండు పథకాలకు నిధులు ఆపివేయడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు మంచి మంచివి అయినప్పటికీ నిధులు కేటాయించకపోవడంతో ఆగిపోయాయని నూతన ప్రభుత్వం బడ్జెట్లో రూ.1200 కోట్లు కేటాయించి పథకాలు కొనసాగించాలని ,పేరుకుపోయిన చేనేత వస్త్రాలను ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో చేనేత, జౌళీ శాఖ అధికారులు ఆర్‌డిడి తస్మా ఏడిలు పద్మ చంద్రశేఖర్ డిఓ శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

మమత స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పట్టణంలోని అమృత గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. మమతా స్కూల్ 1995 96 బ్యాచ్ విద్యార్థులు హాజరయ్యారు. గత జీవితానుభవాలను ఒకరికొకరు చెప్పు కున్నారు. అందరూ కలిసి ఒక చోట చేరు కోవడం చాలా సంతోషంగా ఉందని, ప్రతి సంవత్సరం ఇలాగే గెట్ టుగెదర్ పార్టీని చేసుకోవాలని అనుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండి సయ్యద్,కపిల్, రామకృష్ణ వెంకటరమణ, చింతపల్లి లింగమయ్య, జీ పరమేష్, సత్తయ్య, రేణుక, గోవర్ధన్ ఎస్ కె నయీమ్, పానగల్ శ్రీను, బాబురావు, రాజేష్, నవీన్ కుమార్, కృష్ణయ్య, జానయ్య, బుర్ర నాగరాజు,రామాచారి,నాగరాజు గోలి సైదులు, ఎండి రఫీ,ముఖాముల సైదులు,శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణ,శ్రవణ్ కుమార్,కపిల్, చేరుపెల్లి సత్యనారాయణ,ఎండి రేష్మ, అన్నపూర్ణ,శ్రీలత, స్వప్న, కవిత పాల్గొన్నారు.

శిక్షణ పొందిన ఆర్ఎంపీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-చింతపల్లి

గ్రామాలలో పనిచేసే ఆర్ఎంపీ డాక్టర్ల సమస్యలను పరిష్కరించాలని గ్రామీణ సుశ్రుత సంస్థ జిల్లా ఈసీ నెంబర్, ఆదివారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. 428 జీవో నెంబర్ ను అమలు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే ఆర్ఎంపీ వైద్యులపై జరుగుతున్నటువంటి దాడులను అరికట్టాలని, ప్రభుత్వ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఆర్ఎంపి వైద్యులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనివారు. శిక్ష లేని ఆర్ఎంపీ వైద్యులను ప్రభుత్వం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించాలని కోరారు తెలిపారు. బాలు నాయక్ తక్షణమే స్పందించి ఇట్టి సమస్యపై ముఖ్యమంత్రి తో మాట్లాడి 45 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

మిర్యాలగూడ రూరల్ సిఐ గా వీరబాబు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ రూరల్ సిఐ గా కే వీరబాబును ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేసిన సత్యనారాయణ ను రెండవ మల్టీజన్లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అదే విభాగంలోని ఇంటలిజెన్స్ లో వెయిటింగ్ లిస్టులో ఉన్న వీరబాబును మిర్యాలగూడ రూరల్ కు బదిలీ చేశారు. కొత్తగా బదిలీపై వచ్చిన వీరబాబు నేడు రేపు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక్కడ ఎస్ఐ గా పనిచేసిన నర్సింహులను కూడా శనివారమే బదిలీ చేశారు.

బంజారా సంస్కృతి ఉట్టిపడేలా డైరీ క్యాలెండర్ తయారీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



బంజారా సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా బంజారా అఫీషియల్ క్యాలెండర్ డైరీ తయారు చేయబడిందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి లు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొం దించబడిన డైరీ, క్యాలెండర్ ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. బంజారా పండుగలు,గోత్రనామాలను ప్రచురిం చడంతోపాటు బంజారాలు పూజించే సంత్ సేవలాల్ మహారాజ్ చిత్రపటం చిత్రపటాన్ని క్యాలెండర్ డైరీలో ప్రత్యేకంగా పొందుపరచాలని చెప్పారు. ప్రత్యేకంగా క్యాలెండర్ డైరీ తయారుచేసిన బంజారా ఉద్యోగ సంఘ నాయకులను వారు అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్ బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, గోపి నాయక్ సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీను నాయక్,శ్రీనివాస్ నాయక్ సైదా నాయక్, విజయ్ నాయక్ తిరుపతి నాయక్,రవి నాయక్, పార్వతీ చౌహాన్, ధర్మానాయక్,నానిక్య నాయక్, మక్ల నాయక్,సేట్య నాయక్, శంకర్ నాయక్, రామ్ సింగ్ నాయక్, సిద్దు నాయక్, వెంకటేష్,ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్,శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ అధ్యక్షునిగా గురజాల ధనయ్య

నవతెలంగాణ-చండూరు



పిఆర్‌టియు అధ్యక్షులుగా మండలం లోని కస్తాల గ్రామానికి చెందిన గురజాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్కే ఇమామ్, అసోసియేట్ అధ్యక్షులు రామగిరి శ్రీను, ఉపాధ్యక్షులుగా గోపయ్య, సహాయ కార్యదర్శిగా రమేష్, ఆర్థికకా ర్యదర్శి-వనం బిక్షపతి, సందర్భంగా అధ్యక్షుడు మాట్లా డుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలుతెలిపారు. సంగం అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు కందిమల్ల క్రిష్టారెడ్డి, చిలుములు బాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొడదల శంకర్, అసోసియేట్ అధ్యక్షులు, ఆదిమళ్ళ మణిరాజు పాల్గొన్నారు.

పాలకవర్గానికి సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలో శ్రీనివాసనగర్ గ్రామ పంచాయితీ పాలకవర్గం పదవికాలంపూర్తయిన సందర్భంగా శ్రీనివాసనగర్ డెవలప్మెంట్ ఫోరమ్ తరపున సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులను ఆదివారం ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అగ్రస్థానంలో నిలిపి 20 అవార్డ్స్ సాధించినట్లు సర్పంచ్ వెంకటరమణ చౌదరి తెలిపారు. ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత నిధులను ఖర్చు చేసి గ్రామాన్ని జిల్లాలో, రాష్ట్రంలో అగ్రభాగాన నిలిపినందుకు గ్రామస్తులంతా సర్పంచ్ ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సుజాత, కార్యదర్శి అనిత రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు ,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | జనవరి 29, 2024 | www.navatelangana.com



ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని రెడ్ల రేపాక మధిర గ్రామమైన మర్లపహడ్ చెందిన 100 మంది మహిళలు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కుటుంబ సభ్యులతో కలసి ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి మధుర స్మృతులు, ఆటపట్టించిన సంగతులు, చిలిపి చేష్టలతో గడిపిన కాలాన్ని నెమరు వేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో సరదాగా గడిపారు. ప్రతి ఏట కుటుంబ సభ్యులతో కలిసి సమావేశమవ్వాలని, దీనితోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేయాలని నిర్ణయించుకున్నారు. ఆ మధురమైన క్షణాలు, మళ్ళీ అవన్నీ గుర్తు చేసుకుంటూ ఇరవై ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కంది, కోమురెల్లి, కొలను, సప్పిడి వార్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నూతన ఎస్సై

నవతెలంగాణ-వలిగొండ



వలిగొండ నూతన ఎస్సైగా శనివారం బాధ్యతలు స్వీకరించిన మహేందర్‌లాల్ ఆదివారం ఉదయం హైదరాబాదులోని బంజారాహిల్స్‌లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలో రాజకీయాలకతీతంగా అందరిని కలుపుకొని ముందుకెళ్లాలని స్థానిక యువతకు క్రీడల పట్ల అవగాహన కలిగించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించినట్లు తెలిపారు.

అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ: అడ్డగూడూరు

అడ్డగూడూరు మండలంలో పత్రికా విలేకరిగా చలామణి అవుతూ ప్రెస్ క్లబ్ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు నమోదు అయినట్లు అడ్డగూడూరు సబ్ ఇన్స్పెక్టర్ డి. నాగరాజు ఓ ప్రకటనలో వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన గూడెపు పరమేష్ తండ్రి ఎల్లయ్య అను వ్యక్తి పలు పత్రికల్లో విలేకరుగా చలామణి అవుతూ ఓ సందర్భంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ మిగతా పాత్రికేయ బృందానికి తెలవకుండా ప్రెస్ క్లబ్ పేరుతో పలు సందర్భాల్లో అక్రమాలకు పాల్పడినట్లు ఆ విషయంలో పలు కేసులు నమోదు అయినట్లు ఎస్సై తెలిపారు. తాజాగా నూతన వైన్ షాపుల ఏర్పాటు ప్రారంభ సందర్భంలో అడ్డ గూడూరులో ప్రముఖ వైన్స్ నిర్వాహకులు బాల ఉగ్ర నరసింహస్వామి వైన్స్ బిఎల్ఎస్ఎస్ క్యాషర్ బండి సాయికుమార్ వద్ద నుండి ప్రెస్ క్లబ్ ప్రతినిధి పేరుతో 75 వేల రూపాయలు వసూలు చేసినట్లు ఇటీవల అతనిపై వచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయగా ఇతనుపై పలు సందర్భాల్లో కేసులతోపాటు అక్రమ వసూళ్ల వాస్తవమేనని పరిగణించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గతంలో ఇసుక వ్యాపారుల వద్ద నుండి, మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్లాట్ల వెంచర్ల వ్యాపారుల నుండి, ప్రముఖ వ్యాపారుల వద్ద నుండి బెదిరింపులకు పాల్పడుతూ తానొక్కడే పాత్రికేయ బృందం పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేసినట్లు రుజువు కావడంతో ఒక్కొకకటిగా బయటకు వస్తున్నాయని ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా మండల ప్రజలు ఉండాలని ఎస్సై తెలియజేశారు. విలేకరుల అందరి పేర్లు చెప్పడంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తూ అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతను ప్రముఖ రాజకీయ పార్టీ నాయకుడని తనకు పెద్ద పెద్ద వ్యక్తులతో పరిచయాలు ఉన్నాయని బెదిరింపులకు పాల్పడుతూ ఈ రకమైన అక్రమ వసూళ్లు చేస్తున్నాడని తమ దృష్టికి వచ్చినట్లు పోలీసు వారు తెలిపారు



ముదిరాజ్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ, ఆదివారం జిల్లా కోఆర్డినేటర్ బండారి ప్రసాద్ . వి జేఆర్ కన్వెన్షన్ హాలులో సంఘం సభ్యులు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు అధ్యక్షులు డీఎస్పీ ఆదినారాయణ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ బండారి ప్రసాద్ రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ టౌన్ సీఐగా అశోక్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వి.అశోక్ రెడ్డి పదవి బాధ్యతలు ఆదివారం స్వీకరించారు. చౌటుప్పల్ టౌన్ గా సర్కిల్ ఇన్స్పెక్టర్ సెగ్గం దేవేందర్ రాచకొండ షీ టీం కి బదిలీ అయ్యారు. ఎస్ఓటి రాచకొండ పోలీస్ కమిషనరేట్ నుండి చౌటుప్పల్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎస్.దేవేందర్ నుండి చార్జి తీసుకున్నారు. వి.అశోక్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడటంలో నా వంతు బాధ్యతగా కృషి చేస్తానని తెలిపారు. చౌటుప్పల్ మండల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు

గంటలోపే కేసు చేదించిన యాదగిరిగుట్ట పోలీసులు

నవతెలంగాణ-యాదగిరి గుట్ట

దొంగతనం పిర్యాదు అందిన గంటలోపే యాదగిరి గుట్ట పోలిసులు కేసు చేదించారు. పోలీసులు తెలిపిన వివారాల ప్రకారం శనివారం సాయంత్రం రాజపేట మండలం, బొందుగుల గ్రామానికి చెందిన కాలే యశోద బస్ ఎక్కే సమయంలో తన మెడ లోని 4 తులాల బంగారం పుస్తెల తాడును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని రాత్రి 8 గంటల సమయం లో దరఖాస్తు ఇవ్వగా వెంటనే పోలీస్ స్టేషన్ లో గల సిసి కెమెరా లను పరిశీలించారు. నలుగురు స్త్రీలు దొంగతనం లో పాల్గొన్నట్లు గా నిర్ధారించుకుని వెంటనే యాదగిరిగుట్ట లోని పాత గుట్ట చౌరస్తాలో వెతుకుతుండగా స్థానిక థియేటర్ సమీపం లో పట్టుబడగా వారి దగ్గర పుస్తెలతాడుని రికవరీ చేశారు. దొంగతనంలో నలుగురు స్త్రీలు పాల్గొనగా అందులో ఒకరైన గుజ్జల చెన్నమ్మ పైన రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 44 దొంగతనం కేసులలో నిందితురాలు కాగా మరొక నిందుతురాలు.పద్మ పైన మూడు కేసులు ఉన్నాయి. ఇతర నిందితుల పేర్లు ఏస్ పూజ మరియు ఉప్పడి.మరియ. ఈ నలుగురు కర్నూలు జిల్లాకి చెందినవారుగా గుర్తించారు. నిందుతులను రిమాండుకు పంపినట్లు సిఐ రమేష్ తెలిపారు.

బంజారా అఫీషియల్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-దామరచర్ల



బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో బంజారా అఫీషియల్ పేరుతో రూపొందించబడిన 2024 క్యాలెండర్‌ను దామరచర్ల మండలంలోని కొండ్రపోలు గ్రామంలో ఆదివారం గిరిజన సంక్షేమ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ అడవత్ శరత్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ఉద్యోగులకు కాకుండా అన్ని వర్గాల ఉద్యోగులకు ఉపయోగపడేలా క్యాలెండర్,డైరీని తయారు చేశారని అన్నారు. క్యాలెండర్,డైరీ తయారుచేసిన బంజారా ఉద్యోగులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలవత్తు దశరథ నాయక్,గోపి నాయక్, సైదా నాయక్, శ్రీనివాస్ నాయక్,సీతారాం నాయక్ ,జనార్దన్ నాయక్,శశిధర్, జితేందర్,మహేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రోటరీక్లబ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో ఆదివారం వైయస్సార్ గార్డెన్స్ భువనగిరి నందు డా ఎంపల్ల బుచ్చిరెడ్డి అధినేత, కె పాల్ బోన్ సెట్టింగ్స్ సెంటర్ ఔషపూర్ సౌజన్యంతో పై చదువుల నిమిత్తం టేకుల సుభాష్ రెడ్డికి రూ.20,000లు అందజేసినట్టు రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు ఫకీర్ కొండల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు జిల్లాల కొండలు రెడ్డి, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, ఏంపల్ల వెంకటరెడ్డి, మెహమాన్ కార్యదర్శి ఎం డి అనిఫ్ లు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గత స్మృతులతో తరించిపోయిన భారతి విద్యా మందిర్ విద్యార్థులు

నవతెలంగాణ-కోదాదరూరల్

ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధుర స్మృతులేనని పలువురు భారతీ విద్యా మందిర్ పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. పట్టణంలో భారతీ విద్యా మందిర్ పాఠశాలలో 2003 -2004 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి పలు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో స్థిరపడ్డారు. వారంతా ఆదివారం పట్టణంలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఆనాటి మరపురాని మధురమైన సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. 10 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అర్గనైజర్ నరేష్, ఉపేందర్, గోపికృష్ణ, శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులను ఆశీర్వదించిన పలువురు నాయకులు

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలోని రంగాపూర్ సూర్య ఫంక్షన్ హాల్లో ఆదివారం మండలంలోని మార్యాల గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్నే శ్రీధర్ భవాని కుమారుడు కూతురి పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కి పలువురు నాయకులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత, బూడిద బిక్షమయ్య గౌడ్, సుదగాని హరి శంకర్ గౌడ్, పడాల శ్రీనివాస్, పలువురు నాయకులు చిన్నారులను ఆశీర్వదించారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ అనుబంధ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంగరాల మట్టయ్య అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో భాను శ్రీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆర్తో స్పెషలిస్ట్ డాక్టర్ మహేష్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామం చెందిన యువకులు, మహిళలు రైతులు వ్యవసాయ కార్మికులు వైద్య శిబిరంలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు దైద సంజీవరెడ్డి మాట్లాడుతూ గూడూరు గ్రామంలో ప్రతి వారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామ ప్రజలకు వైద్య సదుపాయాలను కల్పించేందుకు ముందుకు వస్తున్న స్వచ్ఛంద సంస్థలకు వివిధ పార్టీల నాయకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూకపంగా శ్రీనివాస్ విక్టోరియా, ఎంపిటిసి కట్టెబోయిన వెంకటరమణ కాంగ్రెస్ జిల్లా నాయకులు కట్టెబోయిన రామలింగయ్య యాదవ్ చీమట నాగయ్య మూగల ముసలయ్య యాదవ్ ఏడుకొండలు నిర్వాహకుడు నాగయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ కు గ్రామ యువకులు శాలువాతో సన్మానించారు.



చిన్నారులను ఆశీర్వదించిన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షులు మారోజు ఈశ్వరాచారి-పుష్పల కుమారుడు మారోజు విద్యాధరాచారి (చిట్టి బాబు)-పల్లవి ల కుమార్తెలు గ్రీష్మ-తనుశ్రీల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం ఆదివారం మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు విశ్వబ్రాహ్మణ సంఘం హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు మారోజు సోమన్న, తాడోజు ఆచారి, బుక్క శ్రీనివాస్, సురేష్, నరేష్, పోలోజు నాగరాజు, నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE R.R.DISTRICT, AT: HAYATHNAGAR
O.S.NO.188 of 2022

Between:
Kota Harisha ...Plaintiff
AND
Kota Laxmamma & others ...Defendants

To
D3) Kota Thirumal Reddy S/o.K.Narsi Reddy, R/o.2-41, Kanumakula Village, Bhoodan Pochampally Mandal, Yadadri Bhongiri District,

Please take notice that the Plaintiff herein filed the above suit against you for declaration of title and perpetual injunction and also declaration to declare the un-register GPA dated **16-02-2019** Register sale deed bearing document No.550 of 2019 Register Gift settlement deed bearing document No.593 of 2019, Register sale deed bearing document no's 6346 of 2019 and 6345 of 2019 are null and void. The above case is posted **to 04-03-2024** for your appearance.
Therefore your hereby informed to appear before the Hon'ble II Addl District Judge, R.R. District, **on 04-03-2024 at 10.30 A.M**, either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

SUIT SCHEDULE "A" PROPERTY
All that Plot No.63 (North Part) Adm.125 Sq Yards, in Sy No.321/అ 322/అ, 323/ అ, and 324/ అ, situated at Amangal Hayathnagar Mandal, Range Reddy District, under ward No.4, Block No.11 of GHMC, LB Nagar Circle -III and bounded by:
NORTH: Plot No.64.
SOUTH: Plot No.63 (South Part)
EAST :25 ft. wide Road.
WEST: Plot No.60

SUIT SCHEDULE "B" PROPERTY
All that Plot No.64 Adm. 175 Sq Yards, in Sy No.321/అ, 322/అ, 323/ అ, and 324/అ, situated at Amangal Hayathnagar Mandal, Ranga Reddy District, under ward No.4, Block No.11 of GHMC, LB Nagar Circle -III and bounded by
NORTH: Neighbours Land.
SOUTH: Plot No.63.
EAST: 25 ft. wide Road.
WEST: Plot No.59.

(BY ORDER OF THE COURT)
G.SUDHAKAR REDDY.
Advocate
Plot No.131,Sairam Nagar Colony,Champapet, Hyderabad-79
Counsel for the Plaintiff.
call 9848470673

IN THE COURT OF THE HON'BLE VII ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR
O.S. NO.43 OF 2023

Between:
Smt. D. Ramadevi & another ... Plaintiffs
And
Sri S. Sudhakar Reddy & others ... Defendants

SUMMONS

To:
D-9. Sri Gogu Venkata Ramana Reddy S/o. Gogu Lachi Reddy Aged about 52 years, Oec: Agriculture, R/o. Mogilidori Village, Chinnakaparthy Post, Chityal Mandal, Nalgonda District - 508114.

Take notice that the above named Plaintiff had filed the above suit for Declaration and perpetual injunction against all of you along with others in respect of the suit schedule property and the same is posted to 16-02-2024 for your appearance either in person or through your pleader/advocate. Hence you are hereby directed to be present on 16-02-2024 at 10.30 am before the Hon'ble Court failing which the matter will be decided in your absence.

//BY ORDERS OF THE HONOURABLE COURT//
Sd/- S.Shekhar Reddy,
D. Udayasree
Advocates
3-9-419/1, Saraswathinagar Colony, Old Check Post, L.B. Nagar, Hyderabad-74 Mobile Nos. 7989026886 & 9848092440
Counsel for the Plaintiff.

పార్లమెంట్ ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



పార్లమెంట్ ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని భువనగిరి పార్లమెంటు మాజీ సభ్యులు భూర నర్సయ్య గౌడ్ అన్నారు. చిట్యాల మండలం నేరడ గ్రామంలో ఆదివారం బీజేపీ జెండా ఆవిష్కరించారు. అనంతరం చిట్యాల మండల పార్టీ అధ్యక్షుడు పొట్లపల్లి నరసింహ గౌడ్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి దేశాభివృద్ధికి తోడ్పడాలని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి దేశాభివృద్ధికి తోడ్పడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, నియోజకవర్గం కన్వీనర్ మైల నరసింహ, కో కన్వీనర్ మాదూరి ప్రభాకర్ రావు ,జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పాపని వనజ ,స్థానిక నాయకులు గంజి గోవర్ధన్ ,మిరియాల వెంకన్న, పొట్ట బత్తిని గోపాలకృష్ణ, పొట్ట బత్తిని శ్రీను, కంభంపాటి వెంకన్న, కూరెళ్ళ శ్రీను ,కన్నెబోయిన మహాలింగం, మాస శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాంబశివరావు మృతి కళారంగానికి తీరని లోటు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సాంబశివరావు మరణం కళారంగానికి తీరని లోటు అని హుజూర్ నగర్ పట్టణ కళాకారులు ఆదివారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాకారుల సంఘం నాయకుడు దొంతగాని సత్యనారాయణ మాట్లాడుతూ విజయవాడ చెందిన కళాకారుడు సాంబశివరావు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో కళాకారులకు సంబంధించిన దుస్తులు మేకప్ వస్తువులు సామాగ్రిని గత కొన్ని సంవత్సరాలుగా సరఫరా చేస్తూ కళా రంగానికి చేదోడుగా ఉంటున్నాడు అన్నారు. ఆయన మృతి కళారంగానికి తీరనిలోటని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు జొన్నలగడ్డ గోవిందు భద్రాచలం కె వీరబాబు కవిత అన్నమ్మ సిహెచ్ గోపి దొంత గాని మణిదీప్ సుకన్య గోపబోయిన వెంకటేశ్వర్లు గొట్టేముక్కుల రాములు డాక్టర్ ప్రసాద్ నాగిరెడ్డి ధూళిపాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కట్టంగూర్



గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని సాందీపని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డాక్టర్ కంచర్ల హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. సుమారు వైద్యులు 350 మంది రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ మాధవాచారి, గైనకాలజిస్ట్ హబితా, మాజీ వార్డు సభ్యులు కానుగు లింగయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోగుల రాములు రెడ్డిపల్లి శంకర్, తండు గిరిబాబు, చిత్రం నర్సింహ్మా సిబ్బంది లావణ్య ఉన్నారు.